తెలుగు భాషా, సాహితీ, సంస్కృతి, కళల, క్రీడల వార్తా విశేషాల..

# దర్పణం

సంపుటి - 95
సంచిక - 1
జులై - 2022



ది బొంబాయి ఆంధ్ర మహాసభ అండ్ జింఖానా, ముంబై

# నూతన ధర్మకర్తల మండలి



బోగా సహదేవ్
చైర్మెన్, బి.ఓ.టి



ద్యావరిశెట్టి గంగాధర్
కార్యదర్శి, బి.ఓ.టి



గాలి మురళీధర్
ధర్మకర్త



కస్తూరి హరిప్రసాద్
ధర్మకర్త



గట్టు నర్సయ్య
ధర్మకర్త



పోతు రాజారాం
సిట్టింగ్ ధర్మకర్త

# నూతన కార్యనిర్వాహక వర్గం-2022-24



సంకు సుధాకర్
అధ్యక్షులు



వేముల మనోహర్
ప్రధాన కార్యదర్శి



బింగి సత్యనారాయణ
కోశాధికారి



యెలిగేటి రాజ్‌కుమార్
ఉపాధ్యక్షులు, పరిపాలన



రాధా మోహన్
ఉపాధ్యక్షులు, సాంస్కృతిక



సంగెవేని రవీంద్ర
ఉపాధ్యక్షులు, సాహిత్య, క్రీడా



జక్కని శ్రీనివాస్
సంయుక్త కార్యదర్శి,పరిపాలన



తాళ్ళ లక్ష్మణ్
సంయుక్త కార్యదర్శి, సాంస్కృతిక



గుజ్జేటి కృపేందర్
సంయుక్త కార్యదర్శి, సాహిత్య,క్రీడ

# కార్యవర్గ సభ్యులు



ద్యావరిశెట్టి అనుపమ



వాసాల గంగాధర్



అల్లె శ్రీనివాస్



కొక్కుల రమేశ్



జిందం భాస్కర్



అల్లె శంకరయ్య



చిల్వేరి గంగాదాస్



సదుల రమేశ్



వీరబత్తిని సత్యనారాయణ

Surgify™
HASSLE FREE

# FREE DOCTOR CONSULTATION

## VISIT US FOR SECOND OPINION FOR YOUR SURGERY

- ALL MEDICAL TEST'S & MEDICINES TAKEN CARE BY SURGIFY
- PICKUP & DROP FACILITY DURING THE SURGERY
- CASH DEPOSIT AT HOSPITAL TAKEN CARE BY SURGIFY
- SINGLE ROOM OCCUPANCY FOR THE PATIENT
- DOCUMENTATION PROCESS TAKEN CARE BY SURGIFY REPRESENTATIVE
- HYGIENIC FOOD MEALS FOR PATIENT & RELATIVE
- FOLLOWUP DOCTOR FEES, TESTS & MEDICINES TAKEN CARE BY SURGIFY
- 100% INSURANCE CLAIM
- NO COST EMI FACILITY

Surgify aims to give a hassle-free experience when it comes to surgeries.

Right from booking your appointment till the day of your discharge from the hospital, a Surgify personal is always there to assist you throughout your journey.

Piles | Spine | Hernia | Knee Replacement | Kidney Stone

**And other Elective & Regular Surgeries...**

**Surgify is here to make surgeries simpler and affordable !!**

**WE ARE AT**
**Mumbai, Navi Mumbai, Pune, Bhiwandi & Hyderabad**

**GANGAPRASAD GUJJETI**
**9892848797 / 7039820610**

www.surgify.in

Advt.


HEARTY CONGRATULATIONS !!
TO OUR SSC TOPPER 2022
S.V. EDU CENTRE
(Education with Dedication & Innovation)
SINCE : 1985
37 YEARS
TRUSTED BY MANY STUDENTS
Advt.
97%
ASHRAY CHAVAN
1ST IN HOLY CROSS HIGH SCHOOL
Adv. Sahadev G. Bhoga
Principal
M.Com. MBA, LLB
SWANANDI MONDE
ST. COLUMBA SCHOOL
94%
GOURESH DUSA
ANTONIO DA SILVA HIGH SCHOOL
93%
JAYESH NAIK
HOLY CROSS HIGH SCHOOL
92%
SHRUTI CHAMPLON
MODERN ENGLISH SCHOOL
92%
KRISH SAMALA
A. E. S. HIGH SCHOOL
92%
KRISH SAMALA
A. E. S. HIGH SCHOOL
91%
ANUSHKA NIMBALKAR
S.V.M. HIGH SCHOOL
91%
NISHA NARVEKAR
CONVENT GIRLS HIGH SCHOOL
90%
VIRAM JAIN
MODERN ENGLISH SCHOOL
90%
ARYA RAIMANE
HOLY CROSS HIGH SCHOOL
90%
HRISHIKESH VALLAKATI
ANTONIO DA SILVA HIGH SCHOOL
90%
UDAY CHALKE
SALVATION SCHOOL
90%
VIPUL KASTURI
ST. JOSEPH HIGH SCHOOL
SCIENCE
FYJC SYJC
JEE (Mains), NEET, MHT-CET
COMMERCE
FYJC ALL SUBJECTS SYJC
Special Batch for Bifocal Subjects (Electronics & Computer Sci.)
93%
VARNIKA BHOGA
S.I.E.S. COLLEGE
90%
PRACHI SAWANT
RUPAREL COLLEGE
90%
FLORENCE RODRIGUES
SYDENHAM COLLEGE
S.Y.J.C. SCIENCE TOPPERS
S.Y.J.C. COMMERCE TOPPER
WE NOT ONLY TEACH WE MAKE THEM TO PREPARE FOR
BOARD EXAM
Admissionsavailable for Std.
IX VIII
X(S.S.C.)
SATYAPAL G. BHOGA
Principal : S.V.EDUCARE
S.V. Educare
Learn • Educate • Change
SINCE : 1985
Motivation & Education
Most Trusted & Result Oriented Academic Partner Since 1985
Room No. 1, BDD Chawl No.110, S.S.Amrutwar Marg, Worli Mumbai - 400018.
Advt.
9869079306 / 9987578062 / 8097575809/ 8082428786

# దర్పణం

తెలుగు భాషా, సాహితీ, సంస్కృతీ, కళల, క్రీడల వార్తా విశేషాల పత్రిక జులై - 2022





| అధ్యక్షులు / సారథ్యం |
| --- |
| **సంకు సుధాకర్** |

| ప్రధాన కార్యదర్శి |
| --- |
| **వేముల మనోహర్** |

| సంపాదకులు |
| --- |
| **సంగెవేని రవీంద్ర** |

| కార్యవర్గం |
| --- |
| యెలిగేటి రాజ్‌కుమార్<br>ఉపాధ్యక్షులు, పరిపాలనా శాఖ |
| రాధా మోహన్<br>ఉపాధ్యక్షులు, సాంస్కృతిక శాఖ |
| జక్కని శ్రీనివాస్<br>సంయుక్త కార్యదర్శి, పరిపాలనా శాఖ |
| తాళ్ళ లక్ష్మణ్<br>సంయుక్త కార్యదర్శి, సాంస్కృతిక శాఖ |
| గుజ్జేటి కృపేందర్<br>సంయుక్త కార్యదర్శి, సాహిత్య, క్రీడా శాఖ |
| బింగి సత్యనారాయణ<br>కోశాధికారి |



**ఈ సంచికలో..**

- కథలు, కవితలు
- వార్తలు, విశేషాలు
- మహాసభ కార్యక్రమ వివరాలు
- ఇంకా మీకు నచ్చే, మీరు మెచ్చే అంశాలెన్నో..


## అధ్యక్షుల సందేశం

అందరికీ నమస్కారం..!

ముందుగా, మళ్ళీ మీ అందరినీ ఇలా కలుసుకోవడం నాకు చాలా ఆనందంగా ఉంది. కరోనా మహమ్మారి ప్రబలిన తర్వాత మనమంతా ఎవరింట్లో వాళ్ళే బంధీలుగా మారిన చేదు అనుభవాలనుంచి ఇప్పుడిప్పుడే బయటపడుతున్నాం.

మీరంతా ఎంతో అభిమానంతో మళ్ళీ నన్ను అధ్యక్షుడిగా ఆత్మీయంగా ఎన్నుకున్నందుకు మీకు కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను.

మనం ఎన్నో అనుకుంటాం. అన్నీ చేయలేం.. అనుకోనిదేదో అకస్మాత్తుగా వచ్చి మనల్ని అనూహ్యంగా అడ్డుకుంటుంది. ఏనాడో జరగాల్సిన ఆంధ్ర మహాసభ డెవలప్‌మెంట్ పనులు కరోనా వల్ల కాలేకపోయాయి. ఇది సంజాయిషీ కాదు.. అనివార్యమైన వాస్తవం.. అందరికీ తెలిసిన సత్యం. కారణమేదైనా పనులు ఆగిపోవడం నాకూ బాధగానే ఉంది.

గత కొంత కాలంగా పలు కారణాల వల్ల ఆగిపోయిన ఆంధ్ర మహాసభ ముఖచిత్ర పత్రిక దర్పణాన్ని మళ్ళీ మీ ముందుకు సరికొత్తగా ముస్తాబు చేసి ప్రతి నెల తీసుకు వచ్చేందుకు మా శాయ శక్తుల ప్రయత్నిస్తాం.

నాతో పాటు, ఎందరో ప్రముఖులు ఈ ఎన్నికల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అయితే, ఎన్నికలు అన్నప్పుడు గెలుపోటములు అత్యంత సహజం. నిర్ణీత కాలం పాటు ఆంధ్ర మహా సభను సంచాలనం చేయడానికి దక్కిన అవకాశమే కానీ గెలుపంటే మరేమిటో కాదు.. ఓటమి కూడా అంతే..! ఒకానొక సందర్భంలో, కొన్ని ఓట్లు అటూ ఇటూ మొగ్గడం వల్ల జయాపజయాల ఫలితాలు వస్తాయి కానీ, ఓటమి ఎప్పుడూ కూడా నిరాశపడాల్సిన అంశంగా నేను భావించను. గెలిచిన వాళ్ళంతా ప్రతిభావంతులనే సూత్రీకరణకు నేను పూర్తిగా వ్యతిరేకం. గెలిచినా, ఓడినా, మనమంతా మన కళామతల్లి అంధ్ర మహాసభకు తగినంత శాయశక్తులా సేవలందించడమే మన ప్రాధాన్యంగా నేను భావిస్తాను. ఈ తల్లి గౌరవాన్ని ఇనుమడింపచేయడానికి అందరూ అర్హులే..! అందరూ ముందుకు రావాల్సిందే..! అందరికీ స్వాగతం పలికేందుకు మేమంతా సిద్ధంగా ఉన్నాం.

మీరిచ్చిన ఈ రెండు సంవత్సరాల కాలాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటామనీ. మీరూ, మేమూ, మనందరమూ సంతృప్తి పడేలా కార్యక్రమాలు నిర్వహిస్తామనే నమ్మకం నాకుంది.

మీ అందరికీ ధన్యవాదాలు.. మళ్ళీ కలుసుకుందాం..!

**- సంకు సుధాకర్**
అధ్యక్షులు


**ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా**

**The Bombay Andhra Mahasabha & Gymkhana**

10-C, Lakhamshi Napoo Road, Dadar (E), Mumbai - 400014, Tel.: 24144377 / 24144388, Fax : 24119832

E-mail: mahasabha@gmail.com Web: www.bamsg.org

# ది బాంబాయి ఆంధ్ర మహాసభ అండ్ జింఖానా ఎన్నికలు

## 2022–24

**ప్రజాస్వామ్య వ్యవస్థలో దేశానికైనా, సంస్థలకైనా ఎన్నికలు అత్యంత ప్రధానమైనవి. ప్రజాస్వామ్య విలువల్ని పాటిస్తూ, సజావుగా ఎన్నికలు జరిగినప్పుడే ప్రజాస్వామ్యం వెల్లి విరుస్తుంది. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగినప్పుడే సంస్థలు ప్రగతిపథాన పరుగెడుతాయి. ఎందరో ప్రతిభావంతులు ముందుకు వచ్చే అవకాశాన్ని ఎన్నికలు కల్పిస్తాయి.**

**1928లో** స్థాపించిన ముంబై, దాదర్‌లోని **ఆంధ్ర మహాసభ** ఆది నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థని పాటిస్తూ సకాలంలో ఎన్నికలు నిర్వహించుకుని, తద్వారా కార్యనిర్వాహక సభ్యుల్ని ఎన్నుకుంటోంది.


అదే క్రమంలో తేది: 12 జూన్, 2022 నాడు సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల నిర్వహణ బాధ్యత తెలుగు ప్రముఖులు **అనుమల్ల సుభాష్ గారికి** అప్పగించారు. 29 మే నుంచి ఒకటి జూన్ వరకు నామినేషన్ ఫారాలు జారీ చేశారు. రెండవ జూన్ వరకు నామినేషన్ ఫారాలు సమర్పించుకునేందుకు అవకాశం కలిగించారు. 5 జూన్ వరకు నామినేషన్ ఫారాల ఉపసంహరణ జరిగింది. తుది జాబితాను 6 జూన్ నాడు ప్రకటించారు.

ఈ ఎన్నికల్లో రెండు ప్యానెల్స్ బరిలోకి దిగాయి. **శ్రీ సిద్ధి సాయి ప్యానెల్ తరఫున సంగం ఏక్‌నాథ్‌గారు అధ్యక్ష అభ్యర్థిగా, వేముల మనోహర్‌గారు ప్రధాన కార్యదర్శిగా, బింగి సత్యనారాయణగారు** కోశాధికారి అభ్యర్థిగా, **చిల్వేరి గోవర్ధన్‌గారు** (పరిపాలన), **సంగెవేని రవీంద్రగారు** (సాహిత్య, క్రీడా) **గంజి గోవర్ధన్ గారు** (సాంస్కృతిక) విభాగ ఉపాధ్యక్ష అభ్యర్థులుగా, **జక్కని శ్రీనివాస్**(పరిపాలన), **గుజ్జేటి కృపేందర్‌గారు** (సాహిత్య,క్రీడా) **తాళ్ళ లక్ష్మణ్‌గారు**(సాంస్కృతిక) విభాగ సంయుక్త కార్యదర్శులుగా పోటీలో పాల్గొన్నారు.


శ్రీ సిద్ధి సాయి ప్యానెల్ తరఫున కార్యవర్గ సభ్యులుగా **అల్లం నాగేశ్వరరావుగారు, అల్లె శ్రీనివాస్‌గారు, చిల్వేరి గంగాదాస్‌గారు, చిలుక వినాయక్‌గారు, డా॥ద్యావరిశెట్టి అనుపమగారు,**

### 'ట్రస్టీ' అభ్యర్థులు


అడ్డగట్ల శ్రీనివాస్


బడుగు విశ్వనాథ్


బోగ సహదేవ్


దంతాల పురుషోత్తం


ద్యావరిశెట్టి గంగాధర్


గాలి మురళీధర్


గట్టు నర్సయ్య


కస్తూరి హరిప్రసాద్


మార్గం రాజ్‌పాల్


నడిమెట్ల యెల్లప్ప

**'అధ్యక్ష' అభ్యర్థులు**



సంగం ఏక్‌నాథ్



సంకు సుధాకర్

**'ప్ర.కా.' అభ్యర్థులు**



వేముల మనోహర్



యాపురం వెంకటేశ్వర్

**గుడ్ల నరేశ్‌గారు, సైవె రమేశ్‌గారు, వాసాల గంగాధర్‌గారు, వీరబత్తిని సత్యనారాయణగారు** పోటీ చేయగా, ఎంతో ప్రాధా న్యత గల ధర్మకర్తలుగా **బడుగు విశ్వనాథ్‌గారు, బోగ సహదేవ్ గారు, ద్యావరిశెట్టి గంగాధర్‌గారు, గాలి మురళీధర్‌గారు, గట్టు నర్సయ్యగారు** పోటీలో నిలబడ్డారు.

మరోవైపు **ప్రగతి ప్యానెల్ తరపున సంకు సుధాకర్ గారు అధ్యక్ష అభ్యర్థిగా, మహేశ్వరం చంద్రశేఖర్‌గారు** కోశాధికారి అభ్యర్థిగా, **యెలిగేటి రాజ్‌కుమార్‌గారు** (పరిపాలన), **వేముల రాంచంద్రంగారు** (సాహిత్య, క్రీడా) **రాధామోహన్‌గారు** (సాంస్కృతిక) విభాగ ఉపాధ్యక్ష అభ్యర్థులుగా, **బొమ్మకంటి కైలాశ్‌గారు** (పరిపాలన), **పిచుక రత్నమాలగారు** (సాహిత్య, క్రీడా) **సిరిమల్లె శ్రీనివాస్‌గారు**(సాంస్కృతిక) విభాగ సంయుక్త కార్యదర్శులుగా పోటీలో పాల్గొన్నారు.

**ప్రగతి ప్యానెల్** తరపున కార్యవర్గ సభ్యులుగా **అల్లె శంకరయ్యగారు, జిందం భాస్కర్‌గారు, కొక్కుల రమేశ్‌గారు, సదుల రమేశ్‌గారు, రాంపెల్లి హరీశ్‌గారు, ఎనుగందుల రవీంద్రగారు, సిరిమల్లె ప్రకాశ్‌గారు, యెగుర్వార్ సంజయ్‌గారు, కూచన్ బాలకిషన్‌గారు** పోటీ చేయగా, ధర్మకర్తలుగా **మార్గం రాజ్‌పాల్‌గారు, కస్తూరి హరిప్రసాద్‌గారు, నడిమెట్ల యెల్లప్పగారు, దంతాల పురుషోత్తంగారు, అడ్డగట్ల శ్రీనివాస్‌గారు** పోటీలో నిలబడ్డారు.

కాగా, మూడుసార్లు ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన **యాపురం వేంకటేశ్వర్‌గారు** ఈ సారి స్వతంత్ర్య అభ్యర్థిగా ప్రధాన కార్యదర్శిగా బరిలోకి దిగడం చర్చనీయాం శంగా మారింది. ఆయనతో పాటు **బత్తుల శ్రీనివాస్‌గారు** కోశాధికారిగా, **మిట్టపెల్లి సంజీవ్‌కుమార్‌గారు, బట్టు గణేశ్‌గారు, కంకటాల చంద్రారావుగారు** కార్యవర్గ సభ్యులుగా స్వతంత్ర్య అభ్యర్థులుగా బరిలో నిలిచారు.

**'కోశాధికారి' అభ్యర్థులు**



బత్తుల శ్రీనివాస్



బింగి సత్యనారాయణ



మహేశ్వరం చంద్రశేఖర్

ఆంధ్ర మహాసభలో ఎన్నికలు రాబోతున్నాయని తెలిసిన రెండు నెలల క్రితం నుంచే మహాసభ సభ్యుల్లోనే కాకుండా, సాధారణ ప్రజల్లో కూడా ఎంతో ఆసక్తి నెలకొంది. ఎలక్షన్‌ల నోటిఫికేషన్ జారీ కాగానే ఆయా ప్యానెల్ నిర్వాహ కులు తమ తమ అభ్యర్థుల్ని ప్రకటించారు. వర్లీ, ఖేడ్‌గల్లీ, ప్రభాదేవి, లోయర్ పరేల్, ఆదర్శనగర్‌తో పాటు ప్రతీక్షానగర్, బొరివిలి, ఘాట్కోపర్, నవీ ముంబై, పన్వేల్, భీవండి లాంటి సుదూర ప్రాంతాలలో కూడా ప్యానెల్ నిర్వాహకులు ప్రచారం నిర్వహించారు. కాగా, తెలుగు ప్రజల కేంద్రమైన వర్లీ ప్రధాన ప్రచార కేంద్రంగా మారిపోయింది.

ఉదయం నుంచి రాత్రి ఆలస్యం దాకా ప్రచారాలు ముమ్మరంగా జరిగాయి. వర్లీ, ఖేడ్‌గల్లీ ప్రాంతాల్లో గల్లీ స్థాయి సమావేశాలు ఎన్నో నిర్వహించారు. రోజు రోజుకూ ప్యాన్‌ల్ల ప్రచార దోరణిని అనుసరించి ఈ సారి ఏ ప్యానెల్ వస్తుం దోననీ ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదిరిచూశారు. ముంబైలోని పలు ప్రాంతాల్లో ప్యానెల్స్‌కు చెందిన పెద్దపెద్ద బ్యానర్‌లు, హోర్డింగులు వెలిసాయి.

**ఎన్నికల రోజు:**

పది రోజులుగా ముమ్మరంగా సాగిన ప్రచారం ముగి సింతర్వాత 12 జూన్ 2022 నాడు ఉదయం 10 గంటలకు ఎన్నికలు ప్రారంభమయ్యాయి.

ఉదయం కాస్త మందకొడిగా సాగినప్పటికీ సాయంత్రం అయ్యేసరికి కాస్త వేగం పుంజుకుంది. ఉదయం నుంచే ఆయా ప్యానెల్ అభ్యర్థులు రంగు రంగుల కండువాలు

## 'ఉపాధ్యక్ష' అభ్యర్థులు


చిల్వేరి గోవర్ధన్


యెలిగేటి రాజ్‌కుమార్


గంజి గోవర్ధన్


రాధా మోహన్


సంగెవేని రవీంద్ర


వేముల రాంచంద్రం

## 'సం.కా.' అభ్యర్థులు


బొమ్మకంటి కైలాశ్


జక్కని శ్రీనివాస్


సిరిమల్లె శ్రీనివాస్


తాళ్ళ లక్ష్మణ్


గుజ్జేటి కృపేందర్


పిచుక రత్నమాల

కప్పుకొని, అభ్యర్థుల ఫోటోలు పెట్టుకుని మహాసభ ప్రాంగణమే కాకుండా, రోడ్డు మీద కూడా హల్‌చల్ చేశారు. ఈ హంగామా, బ్యానర్ల ప్రదర్శన, వందలాది జీవిత సభ్యులు, యాభైకి పైగా అభ్యర్థులు, వారి శ్రేయోభిలాషులతో ఆ ప్రాంతమంతా సందడిగా మారింది.

ఓటింగ్ కు వచ్చిన ప్రతి ఓటర్‌ను పలకరించేందుకు అభ్యర్థులు పోటీ పడ్డారు. ఓటరు కాని వ్యక్తుల్ని కూడా అభ్యర్థులు ఘెరావ్ చేయడం, అలాయి బలాయి తీసుకోవడం, **'నేను ఓటరును కాదు బాబోయ్'** అని ఆ వ్యక్తులు వాపోవడం నవ్వు తెప్పించింది. ఎంతో ఉత్కంఠంగా సాగిన ఈ ఎన్నికలు చివరకు 5 గంటలకు ముగిసిపోవడంతో అభ్యర్థులు, ప్రచార కర్తలు ఊపిరి పీల్చుకున్నారు. ఉదయం నుండి అభ్యర్థుల తరఫున ప్రచారానికి పూనుకున్న కుటుంబ సభ్యులు కూడా ఎన్నికలు ముగియడంతో ఇంటి బాట పట్టారు.

**ఫలితాలు:**

అదే రోజు అనగా, 12 జూన్, 2022 నాడు సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో ఓట్ల లెక్కింపు మొదలయింది. రాత్రి 12 గంటల వరకు ఫలితాలు వెలువడుతాయనీ ఎదురు చూస్తున్న అభ్యర్థులకు అనూహ్యంగా ఓట్ల లెక్కింపు ఆలస్యం కావడం టెన్షన్‌ను పెంచేసింది. చివరకు ఉదయం 1.30 గంటల వరకు ఒకేసారి మొత్తం ఫలితాలను ఎన్నికల అధికారి **అనుమల్ల సుభాష్‌గారు** వేదిక పై ప్రకటించారు.

**ఫలితాలు ఇలా ఉన్నాయి..**

అధ్యక్షుడిగా **సంకు సుధాకర్‌గారు**(528ఓట్లు), ప్రధాన కార్యదర్శిగా **వేముల మనోహర్‌గారు** (516), కోశాధికారిగా **బింగి సత్యనారాయణగారు** (452), **యెలిగేటి రాజ్‌కుమార్ గారు**(467) పరిపాలన; **సంగెవేని రవీంద్రగారు** (483) సాహిత్య, క్రీడా; **రాధామోహన్‌గారు** (566) సాంస్కృతిక శాఖ

## 'కార్యవర్గ' అభ్యర్థులు


ఎ.నాగేశ్వరరావు


అల్లె శంకరయ్య


అల్లె శ్రీనివాస్


బట్టు గణేశ్



చిల్వేరి గంగాదాస్


చిలుక వినాయక్



డి.అనుపమ


ఎనగందుల రవి



గుడ్ల నరేశ్


జిందం భాస్కర్


కె.చంద్రారావు


కొక్కుల రమేశ్


కూచన బాల్‌కిషన్


ఎమ్.సంజీవ్‌కుమార్

## 'కార్యవర్గ' అభ్యర్థులు


రాంపెల్లి హరీశ్



సదుల రమేశ్


సైవె రమేశ్


సిరిమల్లె ప్రకాశ్


వాసాల గంగాధర్


వి.సత్యనారాయణ


యెగుర్వార్ సంజయ్

ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

**జక్కని శ్రీనివాస్‌గారు** (473) పరిపాలన; **గుజ్జేటి కృపేందర్‌గారు** (536) సాహిత్య, క్రీడా; **తాళ్ళ లక్ష్మణ్‌గారు** (529) సాంస్కృతిక శాఖల సంయుక్త కార్యదర్శులుగా ఎంపికయ్యారు.

కార్యవర్గ సభ్యులుగా **డా॥ద్యావరిశెట్టి అనుపమగారు** (618) ఓట్లతో, **వాసాల గంగాధర్‌గారు** (608) ఓట్లతో అత్యధిక ఓట్లను సంపాదించుకుని రికార్డ్ స్థాపించారు. వీరిద్దరితో పాటు **అల్లె శ్రీనివాస్‌గారు** (559), **కొక్కుల రమేశ్‌గారు** (482), **జిందం భాస్కర్‌గారు** (461), **అల్లె శంకరయ్యగారు** (445), **చిల్వేరి గంగాదాస్‌గారు** (440), **సదుల రమేశ్‌గారు** (401), **వీరబత్తిని సత్యనారాయణగారు** (359) ఓట్లతో తమ సమీప అభ్యర్థులపై గెలుపొందారు.

**ధర్మకర్తల మండలి సభ్యులుగా:**

ధర్మకర్తల మండలి సభ్యులుగా మొత్తం పది మంది పోటీలో ఉన్నారు. వారిలో **బోగా సహదేవ్‌గారు** (589), **ద్యావరిశెట్టి గంగాధర్‌గారు** ( 500), **గాలి మురళీధర్‌గారు** (474), **కస్తూరి హరిప్రసాద్‌గారు** (464), **గట్టు నర్సయ్యగారు** (462) ఓట్లతో గెలుపొందారు.

ఎన్నికల ఫలితాలు వెలువడ్డ వెంటనే నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు **సంకు సుధాకర్‌గారు** మాట్లాడుతూ, **'ఎన్నికలు ముగిసి, ఫలితాలు వెలువడిన తర్వాత ఎన్నికైన వారందరూ ఇప్పుడు ఆంధ్ర మహాసభ ప్యానెల్ సభ్యులేననీ, ఒకసారి కార్యవర్గం ఏర్పాటైన తర్వాత ప్యానెల్స్‌కు అతీతంగా సేవలందిస్తామనీ, అందరం కలిసికట్టుగా ఉంటూ రెండు సంవత్సరాల పాలనలో సభ్యులకు సంతృప్తికరమైన సేవలందిస్తామనీ..'** ప్రకటించారు.

**అనుమల్ల సుభాష్‌గారి** నేతృత్వంలో సమర్థవంతంగా పనిచేసిన ఎన్నికల సిబ్బంది **కొక్కుల చంద్రమోహన్, కట్టా శ్రీధర్, ఉరుగొండ సురేందర్** తదితరుల్ని అంధ్ర మహాసభ తరపున ధన్యవాదాలు అందచేశారు. ❀❀❀


## : మనవి :

**దర్పణంలో ప్రచురించేందుకు ఎవరైనా తమ రచనల్ని పంపించవచ్చు. పరిశీలించి, అర్హమైన వాటిని తప్పకుండా ప్రచురిస్తాం. స్థానిక కవులు, రచయితలకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. (అన్ని ప్రాంతాల, అన్ని రాష్ట్రాల వారికి వర్తిస్తుంది..)**

**అంతేగాక, మీరేదైన రంగంలో ఏదైనా అవార్డు, రివార్డు సాధించినట్లయితే మీరు తప్పకుండా మీ ఫోటోతో సహా వివరాలు అందించండి.. ప్రచురిస్తాం.. (ఇది జీవిత సభ్యులకు మాత్రమే)**

**మీ ఇంట్లో ఏదైనా శుభకార్యం జరిగినా, అవాంఛిత సంఘటనలు జరిగినా మాకు ఫోటోతో సహా తెలుపండి.. ప్రచురిస్తాం. (జీవిత సభ్యులకు మాత్రమే..!)**

## అశ్రు నివాళి



**ఆంధ్ర మహాసభ ప్రధాన కార్యదర్శి వేముల మనోహర్‌గారి తండ్రిగారైన శ్రీ వేముల భూమయ్యగారు తన 90వ ఏట స్వగ్రామమైన కొడిమ్యాల, జగిత్యాల జిల్లాలో తుది శ్వాస విడిచారనీ తెలియచేసేందుకు చింతిస్తున్నాం. భగవంతుడు ఆయన ఆత్మకు సద్గతి చేకూర్చాలనీ ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తున్నాం. హరి ఓం తత్సత్..!**

**- ఆంధ్ర మహాసభ**

# : కార్యవర్గం పదవీ బాధ్యతల స్వీకరణ :



పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి

**12 జూన్** 2022 రోజున ఫలితాలు వెలువడిన తర్వాత.. 20 జూన్, 2022 నాడు ఔట్ గోయింగ్ కమిటీ నుంచి ఇన్ కమింగ్ కమిటీ బాధ్యతల స్వీకరణ చేపట్టింది. ముందుగా నిర్ధారించబడిన సమావేశంలో నూతన సభ్యులతో పాటు పాత సభ్యులు కూడా పాల్గొన్నారు. కాగా, పాత అధ్యక్షుడు, నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షుడు ఒకరే కావడం వల్ల, **సంకు సుధాకర్‌గారే** అధ్యక్షత వహించారు. పాత కోశాధికారి **బింగి సత్యనారాయణగారే** మళ్ళీ నూతనంగా ఎన్ను కోబడ్డారు. అయన కూడా వేదికనలంకరించారు.

అయితే, ప్రధాన కార్యదర్శిగా **తాళ్ళ నరేశ్‌గారు** తన పదవీ బాధ్యతల నుంచి తప్పుకుంటూ, నూతనంగా ఎన్నికైన **వేముల మనోహర్‌గారితో** పాటు వేదికపై ఆసీనులయ్యారు.

ముందుగా, ఎన్నికల అధికారిగా వ్యవహరించిన **అనుమల్ల సుభాష్‌గారు** తన సహచరులైన **చంద్రమోహన్‌గారు, కట్టా శ్రీధర్‌గారితో** సహా సమావేశంలో పాల్గొని, ఎన్నికల సందర్భంగా జరిగిన ప్రక్రియనంతా పొందు పరిచిన ఒక బుక్‌లెట్‌ని అధ్యక్షుల వారికి అందించారు. ఆ బుక్‌లెట్‌లో ఏ అభ్యర్థికి, ఏ రౌండ్‌లో ఎన్ని ఓట్లు వచ్చాయన్న వివరాలన్నీ ఉన్నాయనీ, వచ్చే ఎన్నికల్లో ఎలాంటి సవరణలు చేపట్టాలో తెలుపుతూ కొన్ని సూచనలు ఉన్నాయనీ **అనుమల్ల సుభాష్‌గారు** తెలిపారు.

అధ్యక్షులు **సంకు సుధాకర్‌గారు**, తాజా, మాజీ ప్రధాన కార్యదర్శులు **వేముల మనోహర్, తాళ్ళ నరేశ్‌గారు కమిటీ** తరఫున ఎన్నికల నిర్వహణ బృందాన్ని పుష్పగుచ్ఛంతో సత్కరించి ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా **అనుమల్ల సుభాష్ గారు** మాట్లాడుతూ, **'నూతన కార్యవర్గంలో కొత్త, పాత సభ్యులెందరో ఉన్నారనీ, అంతా కలిసి, వివాదాలకు దూరంగా, ఆంధ్ర మహాసభకు ఘనమైన కీర్తి ప్రతిష్టలను తీసుకురావాలనీ..'** శుభాకాంక్షలందించారు.

ఔట్ గోయింగ్ ప్రధాన కార్యదర్శి **తాళ్ళ నరేశ్** మాట్లాడుతూ, **'కరోనా వల్ల గత కమిటీ అనుకున్నంతగా ఫలితాలు సాధించలేకపోయిందనీ, అయితే కరోనా వెనుకంజ వేస్తున్న తరుణంలో ఎన్నికైన కొత్త కమిటి భుజస్కంధాలపై ఎంతో బాధ్యత ఉందనీ, మీరంతా ఆ బాధ్యతను నిర్వర్తిస్తారనీ ఆశిస్తున్నాననీ..'** అన్నారు.

నూతనంగా ఎన్నికైనా సాహిత్య, క్రీడా విభాగ ఉపాధ్యక్షులు **సంగెవేని రవీంద్ర** మాట్లాడుతూ, **'ఎవరు ఏ ప్యానెల్ నుంచి ఎన్నికై వచ్చినా ఇప్పుడు మనమంతా మహాసభ ప్యానెల్‌కు మాత్రమే చెందుతామనీ, మహాసభకు సేవచేసేందుకు సభ్యులు**

మనకు రెండు సంవత్సరాల సమయం ఇచ్చారనీ, ఈ రెండు సంవత్సరాలు మన ఇగోలను, ఈర్ష్యా ద్వేషాలను పక్కన పెట్టి ఒక్క తాటిపై నిలిచి, నాణ్యమైన కార్యక్రమాలు చేపట్టాలనీ.

అందుకు అందరూ సహకరించాలనీ, సుపరిపాలన కోసం ఆనాటి పెద్దలు మూడు విభాగాలు ఏర్పాటు చేసినప్పటికీ, ప్రతి కార్యక్రమం అందరికీ చెందుతుందనీ, అందరూ కలిసి కట్టుగా విజయ వంతమైన కార్యక్రమాల్ని నిర్వహించేందుకు పాటుపడాలనీ.. అధ్యక్షు లు, ప్రధాన కార్యదర్శుల మార్గదర్శకత్వంలో మన మంతా లక్ష్యం పై దృష్టి సారించాలనీ, అందరికీ శుభాకాంక్షలు' అందించారు.

సాంస్కృతిక శాఖ ఉపాధ్యక్షురాలు **రాధామోహన్‌గారు** మాట్లాడుతూ.. **'ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలనీ కోరుకుంటున్నాననీ, అందరూ కలిసి పని చేస్తే ఫలితాలు సాధించ వచ్చనీ..'** అన్నారు.

పరిపాలనా శాఖ ఉపాధ్యక్షులు **యెలిగేటి రాజ్‌కుమార్** మాట్లాడుతూ, **'ఎన్నో పనులు పెండింగ్‌లో ఉన్నాయనీ, కరోనా వల్ల సిబ్బంది కొరత ఏర్పడి మెయింటెన్స్ పనులు ఎన్నో ఆగిపోయాయనీ, వాటిని తక్షణమే సరిదిద్దేందుకు అధ్యక్షుల సహకారంతో పనులు ప్రారంభిస్తున్నామనీ..'** అన్నారు.

ఈ చర్చలో పరిపాలనా శాఖ సంయుక్త కార్యదర్శి **జక్కని శ్రీనివాస్**, సాహిత్య, క్రీడా విభాగ సంయుక్త కార్యదర్శి **గుజ్జేటి కృపేందర్**, సాంస్కృతిక శాఖ సంయుక్త కార్యదర్శి **తాళ్ళ లక్ష్మణ్**, కోశాధికారి **బింగి సత్యనారాయణ**తో పాటు కార్యవర్గ సభ్యులు **సదుల రమేశ్, కొక్కుల రమేశ్, అల్లె శ్రీనివాస్** తదితరులు మాట్లాడారు.


చివరగా అధ్యక్షులు **సంకు సుధాకర్‌గారు** మాట్లా డుతూ.. **'ఆంధ్ర మహాసభ అంటే మనందరికీ తల్లిలాంటిదనీ, ఈ కళామతల్లికి సేవ చేసే అదృష్టం కలగడం పూర్వ జన్మ సుకృతమనీ, నేను అధ్యక్షుడిగా మీ అందరి సూచనల మేరకే వ్యవహరిస్తాననీ, అదే సమయంలో అందరి సహాయ సహకారాలు ఉండాలని కోరుకుంటు న్నాననీ, మంచి కమిటి వచ్చిందనీ, రోజువారి కమిటీ కార్యక్రమాలు మీరంతా సమర్థవంతంగా నిర్వహిస్తారనే విశ్వాసం తనకుందనీ, ఈ టర్మ్‌లో తాను ప్రధానంగా ధర్మకర్తల మండలితో కలిసి డెవలప్‌మెంట్ పనుల మీదే ఎక్కువగా ఫోకస్ పెడతాననీ, అయితే మంచి మంచి కార్యక్రమాలు తప్పకుండా నిర్వహించాలనీ, కార్యవర్గ సభ్యులకు కూడా పలు బాధ్యతలు అప్పగిస్తామనీ, ఎన్ని అడ్డంకులు వచ్చినా దర్ప ణం పత్రికను ప్రతి నెల వెలువరిస్తామనీ,..'** ఆయన హామీ ఇచ్చారు.

పరిపాలనా శాఖ సంయుక్త కార్యదర్శి **జక్కని శ్రీనివాస్** వందన సమర్పణ చేయడంతో ఈ అనధికార సమావేశం ముగిసిపోయింది.

❀ ❀ ❀

సాహితీ దర్పణం

# శిల్పి




సంగెవేని రవీంద్ర
99871 45310


కలిసి ఉండాలని కలలు కనే రోజులు కావు
కాసేపు కళ్ళు మూసుకుంటే
నల్లిలా నలిపేసే చేతులెన్నో..

గుండెల్లో రాముణ్ణి దాచుకుంటే చాలదు
గుండెను పెకిలించి చూపాలి..!
అనుబంధాలకు అవసరాలే ముడి సరుకైనప్పుడు
ధర్మరాజైనా లక్క ఇంట్లో దగ్ధం కాక తప్పదు..
పేగు బందాల పేరు మార్చాలిప్పుడు
రక్త సంబంధాలకు సరికొత్త అర్థం చెప్పాలిప్పుడు...!

గమ్యం చేర్చిన దారుల్ని దహనం చేసే రోజులివి
అన్నం పెట్టిన చేతుల్ని ఖననం చేసే మోజులివి
ఆవిరైన చెమట చుక్కల్ని మళ్ళీ పోగేయలేం..
అలసిపోయిన దేహ పటిమని మళ్ళీ రాజేయలేం..
పిట్టలు ఎగిరిపోతూ చెట్టును నరికిన వైనం
బట్టను కాల్చేసి నెత్తిన దులిపే నైజం..

అదంతే..!
కార్చిన కన్నీళ్ళను లెక్కించినా
గడిచిన కాలాన్ని నెమరేసినా ఒరిగేదేమీ ఉండదు
దగాపడ్డ మనసు మరింత కుదేలవుతుంది తప్ప..

దిగాలు పడకు నేస్తం..! విజేతవు నువ్వే..!
తెగిన గుండెని అతికించే విధాతవు నువ్వు
ధ్వంసమైన ఆశల పూదోటల్ని
మురిపించే పరిమళానివి నువ్వు..

మూసుకుపోయిన తలుపులతో నీకేం పని..?
వేయి ద్వారాలు నిర్మించే శిల్పివి నువ్వు..!!

(కూలిపోతున్న అనుబంధాల ధూళి పొరల నుండి..)

❀ ❀ ❀



# ధర్మకర్తల మండలి పదవీ బాధ్యతల స్వీకరణ



తాజా మాజీ లతో నూతన ధర్మకర్తలు, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి

**12 జూన్,** 2022 నాడు జరిగిన ఆంధ్ర మహాసభ ఎన్నికల్లో అయిదుగురు ధర్మకర్తలు నూతనంగా ఎన్నికయ్యారు. **బోగా సహదేవ్‌గారు, ద్యావరిశెట్టి గంగాధర్‌గారు, గాలి మురళీధర్‌గారు, కస్తూరి హరిప్రసాద్‌గారు, గట్టు నర్సయ్యగారు నూతనంగా ఎన్నికకాగా, పోతు రాజారాంగారు** సిట్టింగ్ ట్రస్టీగా కొనసాగుతున్నారు.

సార్వత్రిక ఎన్నికలు జరిగాక, ధర్మకర్తలంతా కలిసి చైర్మెన్‌ను, కార్యదర్శిని ఎన్నుకుంటారు. అందులో భాగంగానే 29 జూన్ 2022 నాడు సాయంత్రం 7 గంటలకు ధర్మకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో **అధ్యక్షులు సంకు సుధాకర్‌గారు, ప్రధాన కార్యదర్శి తాళ్ళ నరేశ్‌గారు** ఎక్స్ ఆఫీసియో ట్రస్టీలుగా పాల్గొన్నారు.

ఈ సమావేశంలో ధర్మకర్తలంతా కలిసి **బోగా సహదేవ్‌గారిని చైర్మెన్‌గా, ద్యావరిశెట్టి గంగాధర్‌గారిని కార్యదర్శిగా** ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న సహదేవ్‌గారు, గంగాధర్‌గారు

నూతన చైర్మెన్‌గా ఎన్నికైన **సహదేవ్‌గారికి**, కార్యదర్శిగా ఎన్నికైన **ద్యావరిశెట్టి గంగాధర్‌గారికి** ధర్మకర్తలంతా శుభాకాంక్ష లందించారు. ఈ సందర్భంగా ఔట్ గోయింగ్ చైర్మెన్ **పోతు రాజారాంగారు** మాట్లాడుతూ, **'ఆంధ్ర మహాసభ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాల్సిన అవసరం ఉందనీ, అందరూ ఐకమత్యంగా ఉన్నప్పుడే ఇది సాధ్యపడుతుందనీ..'** అన్నారు. నూతన చైర్మెన్ **బోగా సహదేవ్‌గారు** మాట్లాడుతూ, **'చైర్మెన్ అనేది ఒక పదవిగా గాకుండా, ఒక బాధ్యతగా భావిస్తాననీ, మహాసభ కోసం సీనియర్‌లతో పాటు నూతన సభ్యులందరినీ కలుపుకొని వెళ్తాననీ, గత ధర్మకర్తల మండలి ఎంతో సాధించిందనీ, మేమంతా కూడా అందరి సలహా, సూచనలతో నిస్వార్థంగా మహాసభ డెవలప్‌మెంట్ కోసం అహర్నిశలు పాటుపడతామనీ'** అన్నారు.

ఇందులో అధ్యక్షులు **సంకు సుధాకర్‌గారితో** పాటు పలువురు వక్తలు తమ మనోభావాల్ని వ్యక్తం చేశారు.






# ఆంధ్ర మహాసభ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**12 జూన్** 2022 రోజున జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం 3 జులై, 2022 నాడు ఆంధ్ర మహాసభ ప్రాంగణంలో ఘనంగా జరిగింది.

తొలుత అల్లె మధుసూధన్, గాజుల నర్సారెడ్డి పాడిన పాటలు సభికుల్ని అలరించాయి. ఈ కార్యక్రమానికి నవీ ముంబై ఇస్కాన్‌కు చెందిన భక్తి వేదాంత కాలేజ్ ఆఫ్ వేదిక్ ఎడ్యుకే షన్ డైరెక్టర్‌గారైన డాక్టర్ వైష్ణవాంగ్రీసేవక్‌దాస్‌గారు ముఖ్య అతిథిగా విచ్చేసారు.

సాహిత్య, క్రీడా విభాగ ఉపాధ్యక్షులు సంగెవేని రవీంద్ర సభకు స్వాగతం పలికారు. ముఖ్యఅతిథితో పాటుగా తెలుగు కళా సమితి ప్రధాన కార్యదర్శి, దిక్సూచి అన్‌లైన్ మాసపత్రిక ప్రధాన సంపాదకులు మాదిరెడ్డి కొండారెడ్డిగారు, ఆంధ్ర మహాసభ మాజీ అధ్యక్షులు కొత్తపెల్లి రమేశ్‌బాబుగారు, ప్రావిడెంట్ ఫండ్ మాజీ కమీషనర్ జిల్లా గోవర్ధన్‌గారు, ప్రముఖ తెలుగు వైద్యులు డాక్టర్ తాటి నరహరిగారు, పద్మశాలి యువక సంఘం అధ్యక్షులు అనుమల్ల సుభాష్‌గారు, ముంబైలోని ఏకైక తెలుగు కార్పొరేటర్ కృష్ణవేణిరెడ్డి గారు, మహిళా శాఖ అధ్యక్షురాలు సోమల్ లత గారు వేదికపై ఆసీనులయ్యారు.



జ్యోతి ప్రజ్వలన గావిస్తున్న అతిథులు

జ్యోతి ప్రజ్వలన తర్వాత నూతన కార్యవర్గానికి దిశానిర్దేశం చేస్తూ కొందరు సమాజ ప్రముఖులు ప్రసంగించారు. ప్రముఖుల ప్రసంగాల తర్వాత వేదికపైనున్న అతిథులు కూడా తమ మనోగతాన్ని తెలియపరిచారు. ముఖ్యఅతిథి వైష్ణవాంగ్రీసేవక్‌దాస్‌గారు మాట్లా డుతూ, 'తెలుగువారికి చెందిన ఈ ఆంధ్ర మహాసభ దేశవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ ఎంతో గర్వకారణమనీ, నూతన కార్యవర్గం నాణ్యమైన, చైతన్యవంతమైన కార్యక్రమాలు నిర్వహించాలనీ, తెలుగు వారి ఔన్నత్యాన్ని చాటి చెప్పాలనీ, సాంస్కృతిక, సాహిత్య, క్రీడా, ఆధ్యాత్మిక రంగాల్లో విశేషమైన కృషి చేయాలనీ' కోరుతూ ఆశీస్సులు అందచేశారు.

ఆ తర్వాత జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో బోగా సహదేవ్ ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా, ద్యావరిశెట్టి గంగాధర్ ధర్మకర్తల మండలి కార్యదర్శిగా, గాలి మురళీధర్, కస్తూరి హరిప్రసాద్, గట్టు నర్సయ్య ధర్మకర్తలుగా, సంకు సుధాకర్ అధ్యక్షుడిగా, యెలిగేటి రాజ్ కుమార్ పరిపాలన శాఖ ఉపాధ్యలుగా, సంగెవేని రవీంద్ర సాహిత్య, క్రీడా విభాగ ఉపాధ్యక్షులుగా, రాధామోహన్ సాంస్కృతిక శాఖ ఉపా ధ్యక్షురాలిగా ప్రమాణం చేశారు.

జక్కని శ్రీనివాస్ పరిపాలనా శాఖ సంయుక్త కార్యదర్శిగా, గుజ్జేటి కృపేందర్ సాహిత్య, క్రీడా విభాగ సంయుక్త కార్యదర్శిగా, కార్య వర్గ సభ్యులుగా డాక్టర్ ద్యావరిశెట్టి అనుపమ, వాసాల గంగాధర్, అల్లె శ్రీనివాస్, కొక్కుల రమేశ్, జిందం భాస్కర్, అల్లె శంకరయ్య, చిల్వేరి గంగాదాస్, సదుల రమేశ్, వీరబత్తిని సత్యనారాయణ ప్రమాణ స్వీకా రం చేశారు.

ఉపాధ్యక్షులు సంగెవేని రవీంద్ర అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సంయుక్త కార్యదర్శి జక్కని శ్రీనివాస్ వందన సమర్పణ చేశారు.

# ముంబైలో..
# రెండు పుస్తకాల ఆవిష్కరణ

**29 మే,** 2022 రోజుల ముంబైలోని దాదర్ ప్రాంతంలో ఉన్న కొహినూర్ మంగళ కార్యాలయంలో ముంబై రచయితలకు చెందిన రెండు పుస్తకాలు ఒకే వేదికపై ఆవిష్కరింపబడ్డాయి.

వర్లీ ప్రాంతంలో వైద్యులుగా సుప్రసిద్ధులైన **డా॥తాటి నరహరిగారు** రాసిన మొట్టమొదటి కథల సంపుటి '34 గోఖలే రోడ్ నార్త్' పుస్తకాన్ని తెలంగాణ సాహిత్య అకాడెమీ అధ్యక్షులు **జూలూరు గౌరీశంకర్‌గారు** ఆవిష్కరించారు.

అట్లాగే, ప్రముఖ కవి, రచయిత, పాత్రికేయులు **సంగెవేని రవీంద్ర** రాసిన **'నిర్బంధ కాలం'** అనే కవితా సంపుటిని కూడా **జూలూరు గౌరీశంకర్‌గారే** ఆవిష్కరించారు.

**తెలుగు రైటర్స్ అసోసియేషన్ ఆఫ్ మహారాష్ట్ర (త్వమ్)** అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమ వేదికపై **జూలూరి గౌరీశంకర్‌గారు,** ప్రముఖ కథా, నవలా రచయిత **పి.చంద్రశేఖర్ ఆజాద్‌గారు,** ప్రముఖ రచయిత్రి **తురగా జయశ్యామలగారు,** ప్రముఖ వైద్యులు **డాక్టర్ దూస కుమార్‌గారు,** తెలుగు రైటర్స్ ఆసోసియేషన్ ఆఫ్ మహారాష్ట్ర (త్వమ్) అధ్యక్షురాలు **రవీణా చవాన్‌గారు,** ప్రముఖ వాయిస్ ఓవర్ ఆర్టిస్ట్, కవి **అత్తిలి వేంకట అనంతరామ్‌గారు,** తెలుగు కళా సమితి అధ్యక్షులు **బండి నారాయణరెడ్డిగారు,** అడ్వకేట్ **సబ్బని రామ్‌దాస్‌గారు,** పాత్రికేయులు **రామ్‌దాస్‌గారు** ఆసీనులయ్యారు.




సంగెవేని రవీంద్ర 'నిర్బంధ కాలం' కవితాసంపుటి ఆవిష్కరణ




డా॥తాటి నరహరి '34 గోఖలే రోడ్ నార్త్' కథాసంపుటి ఆవిష్కరణ

వాషిలోని తెలుగు కళా సమితి **ప్రధాన కార్యదర్శి, దిక్సూచి ఆన్‌లైన్ తెలుగు మాసపత్రిక ప్రధాన సంపాదకులు మాదిరెడ్డి కొండారెడ్డిగారు** సభకు అధ్యక్షత వహించారు.

పుస్తకావిష్కరణాంతరం **చంద్రశేకర్ ఆజాద్‌గారు** సమీక్షించారు.

ముఖ్య అతిథి **జూలూరు గౌరీశంకర్‌గారు** మాట్లాడుతూ, **'ముంబైలో తెలుగు కవుల సంఖ్య పెరుగుతోందనీ, మహారాష్ట్రలో వందకు పైగా తెలుగు కవులుండడం మామూలు విషయం కాదనీ, సంగెవేని రవీంద్ర సాహిత్యసృష్టి చేయడమే కాకుండా, సాహిత్య కారుల్ని ఒక దగ్గరకు కూడేయటంలో, సాహిత్య సమ్మేళనాలు నిర్వహించడంలో కూడా ఆయనది కీలక పాత్ర..'** అని అన్నారు.

**'ముంబైలో మామూలు జీవితం నుండి అత్యంత ఎత్తుకు ఆర్థికంగా ఎదిగిన రెండు ప్రపంచాల మధ్య నిలబడి కలాలు పట్టి, బతుకు పోరాటంలో కొనసాగుతూ, తమ బాధలను, గాథలను, కష్టాలను, కన్నీళ్ళను, ఆనందాలను సాహిత్య వస్తువులుగా కథలు రాస్తున్నారనీ, అందులో డాక్టర్ తాటి నరహరిగారు ఒకరని..'** కొనియాడారు.

**దేశ, విదేశాల్లో ఉన్న తెలంగాణీయులకు మన సాహిత్య సాంస్కృతిక వెలుగుల్ని పంచాలన్న ముఖ్యమంత్రి కేసీయార్‌గారి దార్శనిక ఆలోచనలకు అనుగుణంగా త్వరలో ముంబైలో తెలంగాణ లిటరరీ ఫెస్టివెల్‌ను నిర్వహిస్తామనీ జూలూరు గౌరీశంకర్‌గారు** అన్నారు.

ఈ కార్యక్రమానికి నగరంలోని పలు ప్రాంత్రాలకు చెందిన తెలుగు భాషాభిమానులు, రచయితలు, కవులు, సంఘాల ప్రముఖులు భారీ సంఖ్యలో విచ్చేశారు. సమన్వయ కర్తగా **గాలి మురళీధర్** వ్యవహరించిన ఈ రెండు పుస్తకాల ఆవిష్కరణ ఎంతో ఘనంగా, వైభవంగా, ఆత్మీయంగా జరిగిందనీ విచ్చేసిన ప్రముఖులు మెచ్చుకున్నారు.

ఈ కార్యక్రమంలో ముంబై మున్సిపల్ కార్పోరేషన్ లో చీఫ్ ఇంజినీర్ (డి.పి) గా విధులు నిర్వహిస్తున్న **కుంట మల్లేశం గారిని,** రచయిత **అంబల్ల జనార్ధన్‌గారిని** సన్మానించారు.

గాలి మురళీధర్ వందన సమర్పణ గావించారు.


❀❀❀

# మీ సేవలో... మహాసభ




ఆంధ్రమహాసభ అంటే కేవలం
వినోద కార్యక్రమాల కేంద్రం మాత్రమే కాదు...
ప్రతి మనిషి జీవితాన్ని చైతన్యపరిచే
విజ్ఞాన భాండారం కూడా...!!


## ఆధ్యాత్మిక వెలుగుల కోసం



మనిషికి మానసిక ప్రశాంతతని కలిగించేందుకు దోహదపడేవి ఆధ్యాత్మిక కేంద్రాలే. మహాసభ ప్రాంగణంలోనే శ్రీవెంకటేశ్వర మందిరం ఉంది. నిత్యపూజలు జరుగుతుంటాయి. నిశ్శబ్దంగా ధ్యానం చేసుకునేందుకు ప్రత్యేక హాలు కూడా ఉంది. మీరెప్పుడైనా వచ్చి ఆ దేవదేవుణ్ణి దర్శించుకోవచ్చు. మొక్కులు తీర్చుకోవచ్చు. మోక్షమార్గంలో తరించవచ్చు...


**మహాసభ... మనందరి సభ... రండి...! కార్యక్రమాలు నిర్వహిద్దాం... విజయవంతం చేద్దాం...!!**

## మీ విజ్ఞానం కోసం



పుస్తకం హస్త భూషణం అన్నారు కదా..! అంతేకాదు... పుస్తకాలు మస్తిష్కాలని వెలిగించే దీపాలు కూడా...! పుస్తకాలు లేని ఇల్లు స్మశానంతో సమానమని ఓ సామెత కూడా ఉంది. పుస్తకాలు మన ఆత్మీయ నేస్తాలు కూడా...! మరి అలాంటి అమూల్యమైన గ్రంథాలు దాదాపు 8 వేల వరకు మీకు అందుబాటులో, ఆంధ్రమహాసభ గ్రంథాలయంలో మీ కోసం ఎదురుచూస్తున్నాయి. వచ్చేయండి..!

## క్రీడలకు ప్రోత్సాహం




తెలుగు యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంచేందుకు మహాసభ తీవ్రంగా కృషి చేస్తోంది. చదరంగం, క్యారం, స్కేటింగ్ శిక్షణా తరగతుల్ని నిర్వహిస్తోంది. వాలీబాల్, క్రికెట్, కబడ్డీ జట్టుల్ని ఏర్పాటు చేసి, రాష్ట్రవ్యాప్తంగా జరిగే టోర్నమెంటుల్లో పాల్గొనేందుకు సహకరిస్తోంది.

స్వగతం



# ప్రోటోకాల్ డ్యూటీలో ఒకరోజు


- జిల్లా గోవర్ధన్,
9819096949

'వెంటనే వచ్చి కలవండి..' అని మా అడిషనల్ సెంట్రల్ ప్రావిడెంట్ ఫండ్ కమీషనర్ **పి.డి.సిన్హా** కబురు చేయడంతో హుటాహుటిన బాంద్రాలోని భవిష్యనిధి కార్యాలయానికి చేరుకున్నాను. అతి ముఖ్యమైన పని ఉంటేనే ఆయన పిలుస్తారు. నన్ను చూడగానే ఆయన పీఏ ఇంటర్‌కమ్‌లో మెసెజ్ ఇచ్చారు.

లోపలికి అడుగుపెట్టిన నన్ను చూసి చిర్నవ్వుతో ఆహ్వానించి 'కూర్చొండి' అన్నట్లుగా సైగ చేశారు. ఆయనేదో ఫైల్‌లో రాసుకుంటున్నారు. 'ఆయనెందుకు నన్ను పిలిపించారో' అర్థం కాక నేను మౌనంగానే ఉన్నాను. కాసేపయ్యాక ఆయన తలెత్తి.. క్షేమ సమాచారాలు అడిగాడు. అప్పుడే ప్యూన్ తెచ్చిన లెమన్ టీ చప్పరిస్తూ..

'వచ్చే సోమవారం సెంట్రల్ లేబర్ మినిస్టర్ ముంబైకి వస్తున్నట్లు మెయిల్ వచ్చింది..' అంటూ ఆగి నా వైపు చూశారు. తను చెప్పింది ఎదుటి వ్యక్తి వింటున్నాడా లేదా అని పరీక్షించడం ఈ పెద్దాఫీసర్లకు అలవాటే.. నేను శ్రద్ధగా వింటున్నాననీ గమనించి..

'బాంద్రా ఆఫీస్ లో న్యూ కంప్యూటర్ సెక్షన్ మంత్రి గారి చేతుల మీదుగా ప్రారంభం అవుతుంది. ఆ తర్వాత పి.ఎఫ్ మెంబర్లకు త్వరిత సేవల గురించి, వారి సందేహాలకు సంబంధించిన లోక్ అదాలత్ కార్యక్రమం మంత్రిగారి సమక్షంలో



జరుగుతుంది.. మీరు ఆయన వెంట ప్రోటోకాల్ మేనేజర్‌గా ఉండాలి..' అన్నాడు.

'ఓకే సార్..!' అన్నాను నేను.. కానీ, ప్రోటోకాల్ విషయంలో నాకు ఏమీ తెలియదు.

'మంత్రిగారు ఏయిర్ పోర్ట్ నుంచి నేరుగా సహ్యాద్రి గెస్ట్ హౌజ్ వెళ్తారు. అక్కడ ఆయన పనులు ముగించుకునే వరకు ఆక్కడే ఉండి, మధ్యాహ్నం మంత్రిగారిని బాంద్రా ఆఫీస్‌కు తీసుకురావాల్సిన బాధ్యత మీది..' అన్నారు.

'సర్..! ప్రోటోకాల్‌లో ముఖ్యంగా చేయాల్సింది ఏముంటుంది..?' అడిగాను నెమ్మదిగా..

'మరేం ఉండదు.. వి.ఐ.పి.లను నీడలా అంటి పెట్టుకోవాల్సి ఉంటుంది..' అంటూ నవ్వాడాయన.

'ఆయన కంఫర్ట్ ఫీల్ అవడానికి తగిన ఏర్పాట్లు చూసుకుంటూ, సంబంధిత విషయాలు టూకీగా బ్రీఫ్ చేస్తుండాలి. పి.ఎఫ్. విభాగానికి చెందిన గణాంకాలు ఆయనకు అందించాలి. 'టూ ది పాయింట్' మాత్రమే మాట్లాడాలి.. అధిక ప్రసంగం అప్పుడప్పుడు నెత్తి మీదికి చేతుల్ని తెస్తుంది..' అన్నారాయన నా కళ్ళలోకి సూటిగా చూస్తూ.

ఆయన మాటల్లో ఉన్న హెచ్చరికను పసిగట్టి..

'సరే.. సర్.!' అంటూ బయటకు వచ్చేశాను.

23 ఫిబ్రవరి, 2015. శాంతాక్రుజ్ ఏయిర్ పోర్టులో ఉదయం 9.15 నిమిషాలకు ఏయిర్ క్రాఫ్ట్ ల్యాండ్ అయింది. ఓ పది నిమిషాల తర్వాత బట్టతల, నుదుట చందనం పేస్ట్‌పైనా కుంకుమ తిలకం, కుర్తా పైజామాలో ఎడం భుజం మీద మోకాళ్ళకు ఆనుకునేలా పొడవాటి కండువా వేసుకుని అటూ ఇటూ చూస్తూ మెల్లిగా వస్తున్నాడొకాయన.. **ఆయనే కేంద్ర కార్మిక మంత్రి బండారు దత్తాత్రేయ గారు..**

ఆయనను చూడగానే నేను ముందుకు నడిచి..

'సర్..! నేను **జిల్లా గోవర్ధన్..** అసిస్టెంట్ ప్రావిడెంట్ ఫండ్ కమీషనర్‌ని.. మీ ప్రోటోకాల్ అధికారిని..' అని నన్ను నేను పరిచయం చేసుకున్నాను. ఆయన చిరునవ్వుతో..

'ఓహో.. మీరు తెలుగు వాళ్ళా..!' అన్నారు.

'ఔను సార్..' అన్నాను. ఏయిర్ పోర్ట్ అధికారులు ఆయనను స్పెషల్ రూమ్‌లోకి తరలించారు. ఆయన వెంటే నేను వెళ్ళాను. అక్కడ టీ, బిస్కెట్లు అఫర్ చేశారు.

తర్వాత ప్రత్యేక గేట్ నుండి బయటకు వచ్చాం. అప్పటికే మంత్రిగారి కాన్వాయ్ సిద్ధంగా ఉంది. మంత్రిగారి కార్‌లోనే నేను ముందు సీట్లో కూర్చున్నాను. సహ్యాద్రి గెస్ట్ హౌజ్ కోసం కాన్వాయ్ పరుగులు తీసింది. ఒక కేంద్ర మంత్రితో నేను కలిసి ఒకే కారులో ప్రయాణం చేస్తాననీ నేను ఏనాడూ అనుకోలేదు. అదోక రకమైన ఉత్తేజాన్ని కలిగించింది.

సహ్యాద్రి గెస్ట్ హౌజ్‌లో మంత్రిగారు తన పనులు పూర్తి చేసుకున్న తర్వాత అంతా కలిసి అక్కడే భోజనాలు పూర్తి చేసుకున్నాం.

ఆయన ఎవరో అధికారులతో మాట్లాడుతున్నారు. నాకు టైం కావస్తోంది. మెల్లిగా ధైర్యం చేసుకుని ఆయన వద్దకు వెళ్ళాను.

'సర్..! షెడ్యూల్ ప్రకారం మనం ఇప్పుడు బాంద్రా పి.ఎఫ్ కార్యాలయానికి వెళ్ళాలి..' అన్నాను. ఆయన నా వంక చూసి..

'పద వెళ్దాం మరి..' అన్నారు. సిన్హా సర్‌కు ఫోన్ చేసి మేం బయలుదేరుతున్నామని సమాచారం అందించాను. అదే ఎర్ర బుగ్గ కారులో మంత్రిగారితో పాటు నేనూ బయలుదేరాను. దారిలో పి.ఎఫ్.కు సంబంధించిన వివరాలన్నీ అడిగి తెలుసుకున్నారు. హాజీ అలీ ప్రాంతం నుండి కారు పరుగెడుతున్నప్పుడు అక్కడి సముద్రాన్ని చూసి..

'ఇది మన హైదరాబాద్‌లోని హుసేన్ సాగర్ ట్యాంక్ బండ్ లాగుందే..' అన్నారు.

'అవును సర్..! హైదరాబాద్, సికింద్రాబాద్‌కు ట్యాంక్ బండ్ లింక్‌లాగానే ఈ హాజీ అలీ రోడ్ సౌత్ ముంబై మెయిన్ ల్యాండ్‌కు కనెక్ట్ చేసే లింక్ రోడ్' అని చెప్పాను. మరో పది నిమిషాల్లో బాంద్రా ఆఫీస్‌కు చేరుకున్నాం. సిన్హాసర్‌తో పాటు బాంద్రా, కాందివిలి, ఠాణే రీజనల్ కమీషనర్‌లు బుకేలతో, మహిళా సిబ్బంది మంగళ హారతులతో స్వాగతం పలికారు. ముందుగా మొదటి అంతస్తులోని ఆధునిక ఫర్నిచర్‌తో రినోవేట్ చేసిన కంప్యూటర్ సెక్షన్‌ను మంత్రిగారు ప్రారంభించారు. ఆ తర్వాత మినీ కాన్ఫరెన్స్ రూంలో మంత్రిగారు సీనియర్ అధికారులనుద్దేశించి కాసేపు మాట్లాడారు.

సాయంత్రం 4.30 గంటలకు ఆఫీస్ బిల్డింగ్ గ్రౌండ్ ఫ్లోర్‌లో బాడ్మింటన్ గ్రౌండ్‌లో బహిరంగ సభ జరిగింది.

ఆ సభలో ముంబై పలు ప్రాంతాల్లో ఉన్న కార్యాలయాలకు చెందిన దాదాపు 300 మంది సిబ్బంది, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు. యూనియన్ లీడర్లు ఒక్కొక్కరుగా మంత్రిగారిని సన్మానించసాగారు.

వేదికపై ఉన్న సిన్హా సర్ నన్ను పైకి రమ్మని పిలిచారు.

'మంత్రిగారు మాట్లాడేముందు శ్రోతలకు మంత్రిగారి గురించి రెండు మాటలు మరాఠీలో మాట్లాడమని..' అన్నారు. నేను సరే అన్నాను.

మంత్రిగారు మాట్లాడేకంటే ముందు నేను మైక్ అందుకున్నాను. నేను మంత్రిగారి గురించి సంక్షిప్తంగా పరిచయం చేసి..

'మంత్రీ మహోదయాంచా స్వాగతా సాఠీ ఆపన్ పున్హా ఏక్ దా టాల్యాంచా గజ్రానే ప్రకట్ కరూ యా..' (మంత్రిగారిని కరతాళ ధ్వనులతతో మరోసారి స్వాగతం చేద్దాం రండి..) అని పిలుపునిచ్చాను. దాంతో సభాప్రాంగణమంతా చప్పట్లతో మారుమ్రోగిపోయింది. కరతాళ ధ్వనులు ఆగేంత వరకు మంత్రిగారు ఆగి, ఆ తర్వాత యూనియన్ హక్కుల గురించి, ఉద్యోగుల బాధ్యతల గురించి.. హిందీలో అరగంట సేపు ప్రసంగించారు.

ప్రొటోకాల్ డ్యూటీలో ఆఖరు ఘట్టం.. మంత్రిగారితో ఏయిర్ పోర్ట్‌కు కారులో వెళ్తుండగా, నా వైపు చూసి.. **'మీ టాల్యాంచా గజ్రా'** డైలాగ్ భలేగా పనిచేసింది. మొత్తానికి ముంబైకర్ అనిపించుకున్నావు..' అన్నారు దత్తాత్రేయగారు.

'తెలుగు ముంబైకర్ సర్..' అన్నాను నేను ఆయన్ని కరెక్ట్ చేస్తూ.. ఆయన కూడా హాయిగా నవ్వేశారు. ఏయిర్ పోర్ట్‌లో కారు దిగాక, ఆయన నా భుజం పై చేయి వేసి.. 'వస్తాను.. నాతో అయ్యే పని ఏదైనా ఉంటే కాల్ చేయండి..' అన్నారు.

'థాంక్స్ సర్..' అని నేను నమస్కారం చేశాను. ఆయన నవ్వుతూ లోపలికి వెళ్ళిపోయారు..



వర్తమానం



# టవర్లలో బంధీ అయిన జీవితాలు

- మహేశ్వరం నాగభూషణం, 98929 96367

ఓనాడు డ్యూటీ నుంచి వస్తూ వస్తూ రోడ్డు పక్కన ఉన్న ఆకాశ హర్మ్యాలను చూసి ఆనందం వేసింది. ఆ విశాలమైన, ఎత్తైన టవర్‌ల వల్ల నగరం మరింత శోభయామానంగా మారింది. ఆకాశాన్నంటే ప్రతి టవర్‌కు పెద్ద కంపౌండ్ వాల్స్ ఉన్నాయి. అండర్‌గ్రౌండ్ పార్కింగ్‌తో పాటు మల్టీ లేయర్ పార్కింగ్‌లు కూడా ఉన్నాయి. విద్యుత్ దీపాలు రంగు రంగుల కాంతుల్ని వెదజల్లుతున్నాయి.

ఆ టవర్‌ల గ్రౌండ్ ఫ్లోర్‌లలో భారీగా అలంకరించబడ్డ భవ్యమైన వివిధ రకాలైన షాపులు, బ్యాంకులు, తినుబండారాల స్టాల్స్ సందడి సందడిగా ఉన్నాయి. అమ్మాయిలు, అబ్బాయిలు రకరకల ఫ్యాషన్ దుస్తుల్లో మెరిసిపోతున్నారు.

కొన్ని టవర్‌లలో స్విమ్మింగ్ పూల్‌లు, జింఖానాలు, ఇండోర్ బార్లు కూడా ఉన్నాయి. ప్రతి టవర్‌లో ఒకటి, రెండు, మూడు పడక గదుల అపార్ట్‌మెంట్‌లు ఉంటాయి. అంతా లగ్జీరియస్..!

మరి ఇవన్నీ ఉన్నప్పుడు ఇంకా కావాల్సిందేముంది..? అనే ప్రశ్న మీకు రావొచ్చు.. కరెక్టే..! అయితే ఈ టవర్‌లలో ఉండేవారి జీవితాలన్నీ సంతోషంగా ఉన్నాయా..? విశాలమైన అపార్ట్‌మెంట్లు ఉన్నవారంతా ఆనందంగా ఉన్నట్లేనా..? వారికి ఎలాంటి శారీరక, మానసిక బాధలు లేవా..? మనిషి జీవితం అంటే డబ్బు, పెద్దపెద్ద ఇండ్లేనా..? అని ప్రశ్నలు వేసుకున్నప్పుడు 'కాదు' అనే సమాధానం వస్తుంది.

ఆధునిక హంగుల వల్ల మనిషి సౌకర్యవంతంగా ఉంటాడేమో కానీ, సుఖంగా ఉంటాడన్న పూచీ మాత్రం ఏదీ లేదు. నిజానికి ఈ టవర్స్ ఉన్న ప్రాంతాలన్నింటిలో ఒకప్పుడు మిల్లు కార్మికుల గుడెసెలు ఉండేవి. పక్కపక్కన ఉండే ఇళ్ళల్లో ఉండేవారంతా ఉదయం లేచినప్పట్నుంచి రాత్రి పడుకునే వరకు కలగాపులగంగా, ఒకరి కష్టసుఖాలు మరొకరు పంచుకుంటూ ఉండేవారు.

కానీ, మిల్లులన్నీ మూతబడి, గుడిసెల జాగాలో టవర్‌లు మొలకెత్తిన తర్వాత ఆ ఆత్మీయానుబంధాలు కనుమరుగైపోయాయి. రెండు, మూడు పడగ్గదుల అపార్ట్‌మెంటుల్లో మనుషులు తమను తాము ఖైదీలుగా మార్చుకున్నారు. ఎవరింటి తలుపులైనా ఎప్పుడూ మూసి ఉండడమే ఆధునిక సంస్కృతిగా

## గుర్తింపు కార్డుల కోసం...

ఇంతవరకు గుర్తింపు కార్డులు అందని లేక కార్డులు పోగొట్టుకున్న జీవిత సభ్యులు ఈ క్రింద ఇచ్చిన కూపన్‌లో తమ వివరాలన్నీ స్పష్టంగా ఇంగ్లీష్ భాషలో పెద్ద అక్షరాలతో పూర్తి చేసి పంపించాలని మనవి. వీలైతే ఇదే కూపన్‌ను నింపి, కట్‌చేసి, లేకుంటే ఈ వివరాలన్నీ తెల్లకాగితంపై వివరంగా రాసి మహాసభ కార్యాలయానికి అందచేయాలనీ కోరుతున్నాం.

పేరు.........................................................

పుట్టిన తేది..................... రక్తపు గ్రూపు.................

ఫోన్ నంబర్.....................................................

చిరునామా.......................................................

మెయిల్..........................................................

పీజీ/ఎల్‌జీ/ ఎల్ఎల్ క్రమసంఖ్య...................................

**తాజా ఫోటో ఒకటి తప్పకుండా జత చేయగలరు.**

మారిపోయింది.

అపార్ట్‌మెంట్స్‌లో ఉండడం తప్పుకానేకాదు.. ఎప్పుడూ గుడిసెల్లో ఉండాలని ఎవరూ వాదించడం లేదు. కానీ, బంద్ దర్వాజాలు మనిషికి మనిషిని దూరం చేస్తున్నాయి. పలకరింపులు లేవు. కష్టాసుఖాల్లో పాలు పంచుకునేందుకు పక్కింటోడు కూడా ముందుకు రావడం లేదు.

చాల్ సిస్టమ్‌లు ఉన్నప్పుడు, గుడెసెలు ఉన్నప్పుడు పండుగలొచ్చినా, పబ్బాలొచ్చినా, ఎవరింటికైనా చుట్టాలొచ్చినా ఆ పరిసరమంతా సందడి సందడిగా ఉండేది. కానీ, ఇప్పుడు టవర్‌లు పొడుచుకొచ్చాక, పక్కింటి విషయాలు కూడా బయటకు రావడంలేదు. ఒకే అంతస్తులో ఉన్నప్పటికీ పరస్పర పరిచయాలు లేని కుటుంబాలు ఎన్నో ఉన్నాయి.

గతంలో ఏ వస్తువు కావాలన్నా, పక్కనే ఉన్న కిరాణం దుకాణంలోకి వెళ్ళి తెచ్చుకునేవారు. అక్కడ ఇరుగింటి, పొరుగింటి వారు కలిసేవారు. కాసేసు బాగోగులు మాట్లాడుకునేవారు. ఇప్పుడంతా ఆన్‌లైన్ పర్చేజ్ అయిపోయింది. బంద్ దర్వాజా వెనక నుండే ఆర్డర్‌లు వేయడం, తీసుకోవడం జరిగిపోతున్నాయి. దీంతో మనుషుల్లో కదలికలు కూడా కరువైపోయి ఊబకాయం, బోనస్‌గా బీపీ. షుగర్‌లు వచ్చేస్తున్నాయి..

ముంబై సంస్కృతిలో భాగమైన చాల్స్, బైటీ చాల్స్, గుడిసెలు క్రమక్రమంగా కనుమరుగవుతున్నాయి.. కొత్తగా అపార్ట్‌మెంట్‌ల్లోకి చేరినవారు ఏకాంతానికి గురవుతున్నారు. ఎప్పుడూ మనుషుల మధ్య ఉండే ఒక తరం ఇప్పుడు నేటి తరంతో మమేకం కాలేకపోతున్నారు. చాల్స్ సిస్టమ్‌లో దశాబ్దాలు గడిపిన మన తల్లిదండ్రులు ఇప్పుడు మనుషులే కనపడని ఈ అపార్ట్‌మెంట్లలో కుదురుగా ఉండలేకపోతున్నారు.

**మనిషి నేడు వేగంగా ముందుకు పరుగెడుతున్నాడు. కెరీర్ ఒరియంటెడ్‌గా మారిపోయాడు. మనిషితనానికి తిలోద కాలు ఇచ్చేస్తున్నాడు. దాంతో మానసిక ఆందోళనలు పెరిగి పోతున్నాయి. అభద్రతా భావానికి గురవుతున్నాడు. డబ్బు సంపాదిస్తున్నప్పటికీ తోటి మనుషుల సాంగత్యం లేక ఏకాకిగా ఫీల్ అవుతున్నాడు. మానసిక సమస్యలు పెరిగిపోతున్నాయి.**

గుడిసెలు పోయి భవనాలు రావడం పరిణామ క్రమంలో సహజమే..! కానీ, మనుషులకు దూరం కాకుండా తగినన్ని చర్యలు చేపట్టాలి. అపుడే అపార్ట్‌మెంట్‌లో చోటు చేసుకుంటున్న ఒంటరితనాన్ని ఓడించగలం..

కాలంతో పాటు మనుషులు కూడా మారాలి.. అలాగే మన మంచి చెడ్డలు కూడ మనమే చూసుకోవాలి. అప్పుడే మన జీవితాలు ఆనందమయమవుతాయి.

***

కవితా దర్పణం

# నాన్న..! (గజల్)




అద్దంకి లక్ష్మి
97570 43469




నన్ను చూసి చిరునగవులు చిందించిరి మా నాన్న
నా జన్మకు మూలముగా గర్వించిరి మా నాన్న

తొలి అడుగులు వేయించి బ్రతుకుబాట నడిపించెను
నీడలాగా వెన్నంటి మరిపించిరి మా నాన్న..

భుజాలపై నన్ను మోసి జాబిల్లితో ఆడించెను
అనురాగపు మమతలన్ని పండించిరి మా నాన్న..

చిట్టి చిట్టి కథలు చెబుతూ చిత్రంగా నవ్వించెను
జోలపాడి నిదురపుచ్చి మరిపించిరి మా నాన్న..

పదములనూ పలికిస్తూ అక్షరములు నేర్పించెను
తొలి గురువుగ పాఠములను బోధించిరి మా నాన్న

రేయి పగలు వెన్నంటే వెన్నలాంటి మనసు ఉంది
బ్రతుకు బాట భయమన్నది తొలిగించిరి మా నాన్న..

నన్ను చూసి గర్వపడుచు ఉన్నతికి ముచ్చటపడి
కలలన్నీ పండెననుచు దీవించిరి మా నాన్న..!

***

# 'ఆమె' లేకుంటే..!



**'ఆమె' లేని మగాడి జీవితం.. మోడు వారిన చెట్టుతో సమానం..',**

**'ఆమె లేని అతడు వట్టి మోడు..'** ఇది వాస్తవం.. భార్య విహీనులైన చాలా మంది భర్తలు చరమాంకంలో పలు బాధలు పడినవారు చాలా మంది ఉన్నారు. వారికి రోజులు గడపడం కష్టం అవుతూంది.. భర్త దూరమైన భార్య తట్టుకొని జీవించగలదు.. కానీ, పురుషులు కుటుంబ సభ్యులతో కలిసిపోలేరు.

2012లో **రోచెస్టర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ** శాస్త్రవేత్తలు ఒక అధ్యయనం చేశారు. అందులో ఒక ఆసక్తికరమైన అంశం వెల్లడైంది.

సాధారణంగా భార్యాభర్తల్లో పురుషులు వయసులో పెద్దవారై ఉంటారు. కాబట్టి, వారు తమ కన్నా ముందే మరణిస్తారనే అంశాన్ని జీర్ణించుకోవడానికి మహిళలు సిద్ధమై ఉంటారట. తనకన్నా చిన్నదైన భార్య చనిపోతుందనే సన్నిద్ధత పురుషుల్లో ఉండదట. భార్య చనిపోతే భర్త కుంగుబాటుకు గురవడానికి ఇది కూడా ఒక ప్రధాన కారణమని వారు విశ్లేషించారు.

భార్య మీద జోకులేస్తారు. కోపమొస్తే అరుస్తారు. అలుగుతారు.. తిడతారు.. కొందరు ప్రబుద్ధులైతే పురుషాహంకారంతో కొడతారు కూడా..! ఆమె శాశ్వతంగా దూరమైతే మాత్రం తట్టుకొని బతికేంత మానసిక బలం పురుషులకు ఉండదు.

**'ఆమె' లేని మగాడి జీవితం మోడు వారిన చెట్టుతో సమానం..'**

అడగకుండానే అన్నీ అమర్చిపెట్టినన్నాళ్ళు ఆమె విలువ తెలుసుకోలేని మగానుభావులు.. ఆమె వెళ్ళిపోయిననాడు మనసులో మాటను చెప్పుకునే తోడు లేక .. అందరితో కలవలేక.. మనసులోనే కుమిలిపోయి శారీరకంగా క్షీణించిపోతారు.

'నేను ముందుపోతే పసుపు కుంకాలు మిగిలిపోతాయేమో గానీ, ఆ జీవుడు ఎంత అవస్థపడతాడో నాకు తెలుసు, పైనున్న భగవంతుడికి తెలుసు.. ఒరే..! పచ్చటి చెట్టు కింద కూర్చొని చెబుతున్నా.. 'దేవుడా..! ఈ మనిషిని తీసుకెళ్ళు.. ఆ తర్వాత నా సంగతి చూడు' అని రోజూ దణ్ణం పెట్టుకునేదాన్ని.. 'మొగుడి చావు కోరుకునే వెర్రిముండలుంటారా...' అని అనుకోకు.. వుంటారు.. నాకు మీ మామయ్య అంటే చచ్చేంత ఇష్టంరా..! ఆయన మాట చెల్లకపోయినా, కోరిక తీరకపోయినా నా ప్రాణం కొట్టుకుపోయేది. చీకటంటే భయం, ఉరిమితే భయం, మెరుపంటే భయం.. నే వెన్నంటి ఉండకపోతే ధైర్యం ఎవరిస్తారు..? అర్ధరాత్రిపూట ఆకలేస్తోందని

లేచి కూర్చుంటే ఆవిరి కుడుములు, కందట్లూ, పొంగరాలూ ఎవరు చేసి పెడతారు..?' **ప్రముఖ రచయిత శ్రీరమణ** రాసిన **'మిథునం'** లో భర్త మరణం గురించి **బుచ్చిలక్ష్మి పాత్ర** పడే ఆవేదన ఇది..!

నటుడు **రంగనాథ్** గుర్తున్నాడా..? భార్య మేడ మీద నుంచి పడడంతో నడుం విరిగి మంచాన పడితే.. పద్నాలుగేళ్ళు ఆమెకు సేవలు చేశారాయన..! తాను ఎంతగానో ప్రేమించిన భార్య శాశ్వతంగా దూరమవడాన్ని తట్టుకోలేక, కుంగుబాటుకు గురై 2015లో ఉరివేసుకుని చనిపోయారు.

**ప్రముఖ చిత్రకారుడు, సినీ దర్శకుడు బాపు** సైతం.. భార్య **భాగ్యవతి** మరణాన్ని తట్టుకోలేక ఆమె వెళ్ళిపోయిన ఏడాదిన్నర లోపే తుది శ్వాస విడిచారు.

సాధారణంగా భార్య అంటే చాలా మందికి చులకన భావముంటుంది. భార్య తన మీద ఆధారపడి ఉందనీ, తాను తప్ప ఆమెకు దిక్కులేదనీ చాలా మంది పురుషులు అనుకుంటారు. కానీ, వాస్తవంలో అందుకు విరుద్ధంగా జరుగుతుంది. చాలా మంది పురుషులు తమకు తెలియకుండానే భార్యపై మానసికంగా ఆధారపడిపోతారు. భార్యను కోల్పోయినప్పుడు ఆ లోటు వారికి బాగా తెలుస్తుంది. వారి జీవితం గందరగోళంలో పడిపోతుంది. భాగస్వామి దూరమైనప్పుడు మహిళలు స్పందించే తీరు భిన్నంగా ఉంటుంది. భర్తకు దూరమైన తరువాత మహిళలు కుటుంబ సభ్యులతో కలిసిపోవడం, కొన్ని బరు వులు బాధ్యతలు తీసుకుంటారు.

**'స్త్రీ చిన్నప్పట్నుంచి స్వతంత్ర్యంగా బతుకుతుంది..'**

తండ్రికి బాగోలేకపోయినా, భర్తకు జ్వరం వచ్చినా, పిల్లలకు జలుబు చేసినా తనే సేవ చేస్తుంది. అదే తనకు ఏదైనా అయితే ఎవరి కోసం ఎదురుచూడదు. తనకు తానే మందులు వేసుకుంటుంది.. ఓపిక లేకపోయినా లేచి పనులు చేసుకోవడానికి యత్నిస్తుంది. ఆ మనోబలమే, భర్తలేకపోయినా ధైర్యంగా బతకడానికి ఉపయోగపడుతుంది.

**'భావోద్వేగ బలం ఆమెది..'**

పురుషుడు శారీరకంగా బలంగా ఉంటే, స్త్రీ భావోద్వేగపరంగా బలంగా ఉంటుంది. సామాజిక బాధ్యతలు భర్త తీసుకుంటే, భార్య కుటుంబ బాధ్యత మోస్తుంది. ఒక విధంగా చెప్పాలంటే ఇంట్లో ఆమె రిమోట్ కంట్రోల్.. ఎక్కడ ఏది నొక్కాలో ఆమెకి తెలుసు. ఎంతటి భావోద్వేగాన్నైనా భరిస్తుంది. పిల్లలే సర్వస్వంగా బతుకుతుంది. అందుకే భర్త తనువు చాలించినా పిల్లల కోసం తను కష్టపడుతుంది.

అందుకే ఆడదే మగాడికి సర్వస్వం. ❀❀❀

కవితా దర్పణం



# ముంబై తెలుగోడు


గుండారి శ్రీనివాస్
99309 01090




శ్రమ శక్తికి నిదర్శనం
నాలుగు శతాబ్దాల వైభవం
తీపి చేదు జ్ఞాపకాలు
ఎగరేసిన జయకేతనం
మరాఠీ గడ్డపై మాసిపోని గురుతు
తెలుగోడంటే...చెమటోడ్చిన చరిత్ర..
చెరిగిపోని చరిత్ర...

బతుకు బాటలో పయనం
ముంబై జీవన పోరాటం
నిర్మాణంలో కీలక పాత్ర
సన్మానంలో అగ్రస్థానం
స్వర్ణాక్షరాల గత కాలపు చిత్రం
తెలుగోడంటే... చెమటోడ్చిన చరిత్ర..
చెరిగిపోని చరిత్ర...

ఐక్యంగా కదిలి మహారాష్ట్ర
పోరాటంలో సమిధలైన యాది
ఉన్నత పదవుల అధిరోహణ
రాజకీయంగా ఎదిగి
గుడి గోడలకు పూతలాగా మారి
బడి తలుపులకు తాళం చెవిలా దూరి...
తెలుగోడంటే...చెమటోడ్చిన చరిత్ర..
చెరిగిపోని చరిత్ర...!!

❀❀❀



యండమూరి వీరేంద్రనాథ్
92465 02662

# గిల్టు కవరింగ్



ఇటీవలి కాలంలో కొంత మంది ట్రైనర్లు వ్యక్తిత్వ వికాసం మీద ప్రజలకి ఉపన్యాసాలు ఇస్తున్నప్పుడు అందులో కొంత మంది తమ గురించి తాము చెప్పుకునేటప్పుడు కొన్ని అబద్ధాల్ని, కొన్ని అవాస్తవాల్ని కలిపి చెప్పడం గమనార్హం.

తమకు లేని విద్యార్హతలను ఆపాదించుకోవటం, తాము నిజజీవితంలో ఎలా ప్రవర్తిస్తారో వారు అబద్ధాలు చెబుతున్నప్పుడు, వారి వ్యక్తిగత జీవితం గురించి తెలిసినవారు ఆశ్చర్యపోకతప్పదు. దీని గురించి చక్కటి కథ ఒకటి ఉంది.

ఒక మానసిక శాస్త్రవేత్త రోడ్డు మీద వెళ్తూండగా ప్రక్కన నలుగురు కుర్రవాళ్ళు దెబ్బలాడుకోవటం గమనించాడు. అందులో ఒక పిల్లవాడి చేతిలో చిన్న కుక్క పిల్ల ఉంది.

'మీరు ఎందుకు దెబ్బలాడుకుంటున్నారు..?' అని ఆ మానసిక శాస్త్రవేత్త అడిగితే, అందులో ఒక కుర్రవాడు..

'ఈ అందమైన కుక్కపిల్ల రోడ్డు పక్కన మాకు దొరికింది. ఎవరు తీసుకువెళ్ళాలో అర్థం కావడం లేదు. నాకు కావాలంటే నాకూ కావాలనీ అందరం దెబ్బలాడుకుంటున్నాం' అన్నాడు.

ప్రక్కనున్న మరో కుర్రవాడు ..

'మాలో అందరికన్న గొప్ప అబద్ధం ఎవరు చెబితే వాళ్ళు ఈ కుక్కపిల్లను తీసుకు వెళ్ళవచ్చు అని మేమందరం చివరికి ఒక అగ్రిమెంట్‌కి వచ్చాం.. ఒక్కొక్కరం మా గురించి ఒక అబద్ధం చెప్తున్నాం..' అన్నాడు.

అప్పుడు ఆ సైకాలజిస్ట్ ఉత్తేజితుడయ్యాడు.

ఆ పిల్లవాళ్ళకి తనకి తెలిసిన మానసిక శాస్త్రం గురించి బోధించడం మొదలు పెడుతూ..

'ఎప్పుడైతే మీరు ఒక అబద్ధం చెప్తారో అప్పుడు మీరు మీ మనసుకి జవాబుదారి అవుతారు. ఈ వయసులో మీరు అబద్ధం చెప్పటం మొదలుపెడితే రేపు పెద్దయ్యాక మీ జీవితం నరకప్రాయం అవుతుంది. నేను ఈ రోజు ఇంత మంచి మానసిక శాస్త్రవేత్త అవ్వడానికి కారణం చిన్నప్పటి నుండి నేను నిజాయితీగా వుండడమే.. మీ లాగా నేను చిన్న విషయానికి పోరాడలేదు. దు:ఖించలేదు. మీ వయస్సులో నేను అసలు అబద్ధమే చెప్పలేదు..' అని ఏకబిగిన ఉపన్యాసం ఇవ్వటంతో అక్కడ చీమ చిటుక్కుమంటే వినపడేటంత నిశ్శబ్దం వ్యాపించింది.

ఆ నిశ్శబ్దంలోంచి ఒక కుర్రవాడు మిగతా వాళ్ళ వైపు చూసి, తలూపుతూ..

'సరే..! ఆయన చెప్పాడు కాబట్టి, ఆయనకే ఇచ్చేద్దాంరా కుక్కపిల్లని..' అన్నాడు..

❋❋❋

# నా మాట శ్రీశ్రీ బాట



పుల్లాభట్ల జగదీశ్వరీ మూర్తి
80976 22021

మరో ప్రపంచం మరో ప్రపంచం
మరో ప్రపంచం మనదేనోయ్
కలాలు పట్టుకు నిజాలు చెప్పుచు
కదను తొక్కుదాం మనమేనోయ్..

అన్యాయనెన్నెదిరించే మాటను
నిప్పు నిజాలను రాసే బాటను
నిర్భయ రీతిని సాగండోయ్
కలం కత్తిగా మార్చండోయ్..

భగభగలాడిన హృదయాక్రోశం
భుగభుగ ఎగసిన ఎర్రని కోపం
పిటపిటలాడే పుస్తక పుటలో
పటపటలాడుచు రాయండోయ్..

అన్యాయాలకు బలియౌ బడుగుల
అసభ్య చేతల అవమానితుల
స్త్రీల మాన హింసాత్మక చర్యల
చలించు చరితలె రాయండోయ్..

మంచి మార్పుకై మంచి తీర్పుకై
నిజాల నిప్పును కురిపించోయ్
భరత భవితకై తపించవోయ్
భాగ్యవిధాతవు నీవేనోయ్..


శ్రీశ్రీ బాటను శ్రీశ్రీ మాటను
తరతరాలకందిద్దామోయ్
పదవోయ్ ముందుకు తోసుకు తోసుకు
అక్షర సేద్యం చేద్దామోయ్..!

❀❀❀

# నాన్నకేం తెలియదు



అత్తిలి అనంతరాం
98211 06155



నాన్నకేం తెలీదు
నాయనమ్మ ఒడిలో పడినప్పటి నుంచీ
నిన్నటి దాకా నాన్నకేం తెలీదు
అవును..! నాన్నకేం తెలీదు..

డిస్టింక్షన్‌లు కొట్టి కొట్టీ కలెక్టరైనా
డింకీలు కొట్టికొట్టీ గుమస్తా అయినా
గంట కొట్టీ కొట్టకనే లగెత్తుకొచ్చే ప్యూనైనా
లోకాలనేలే అది దేవుడైనా
నాన్న అనేవాడు ఎప్పుడూ బోళాగాడే..!
నాన్నకేం తెలీదు..! నిజమే..!
నిన్నటి దాకా ఏమీ తెలీదు..

కానీ, ఇవాళ పెరట్లోకొచ్చి
నాన్న కూర్చున్న కుర్చీలో తొలిసారిగా వాలాను..
ప్రాణం లేని ప్రహరీ
పెరట్లో వాలిన గువ్వలూ
నేలను రాలిన పువ్వులూ
చెట్లను వీడీ ఇంటిని వీడక
కొత్త చైతన్యాన్ని పుంజుకుని
గాలికి ఎగిసిపడుతున్న ఎండినాకులూ
అచేతనం ఆవహించిన నాతో..
పగటి చీకటి వెక్కిరిస్తున్న నాతో..
మాట్లాడుతున్నట్టే ఉంది..
నీకేం తెలీదన్నటూ..!
రేపు నువ్వూ ఒక నాన్నవే అన్నట్టూ..!!

❀❀❀

# విద్యార్థులకు, తల్లిదండ్రులకు సూచన

ఆంధ్ర మహాసభ విద్యా, వైద్య రంగాల్లో విశేష సేవలందిస్తున్న విషయం మీ అందరికీ తెలిసిందే. ముఖ్యంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులిన 'స్వాతంత్ర్య దినోత్సవం( 15వ ఆగస్ట్)' నాడు ఘనంగా సన్మానించడం ఒక ఆనవాయితీగా వస్తోంది. కరోనా కాలంలో ఈ కార్యక్రమం చేయలేకపోయినప్పటికీ మళ్ళీ ఇప్పుడు అనగా 15 ఆగస్ట్ 2022 రోజున 'ఉత్తమ విద్యార్థుల సన్మాన సభ' నిర్వహించాలనుకుంటున్నాం.

10వ, 12వ, డిగ్రీల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు మార్క్ షీట్లను ఆంధ్ర మహాసభ కార్యాలయంలో అందచేయాలని మనవి చేస్తున్నాం.

## మార్క్ షీట్లు అందచేసేందుకు చివరి రోజు

## 31 జులై, 2022

పదవ తరగతి : 75 శాతం మార్కులు సాధించినవారు

పన్నెండవ తరగతి : 70 శాతం మార్కులు సాధించినవారు

డిగ్రీ (అన్ని రంగాల్లో) : 65 శాతం మార్కులు సాధించినవారు

ఎంపికైన విద్యార్థులు 15 ఆగస్ట్ నాడు స్వయంగా వచ్చి సన్మానాన్ని అందుకోవాల్సి ఉంటుంది.

కేవలం తెలుగు విద్యార్థులు మాత్రమే అర్హులు.

ఆంధ్ర మహాసభ జీవిత సభ్యులు కానివారు కూడా అర్హులే..!

- ఆంధ్ర మహాసభ కార్యవర్గం

## సభ్యులకు కొన్ని సూచనలు

- మీ చిరునామాగానీ, ఫోన్ నంబర్‌గానీ మారితే మాకు వెంటనే రాసి పంపండి.
- దర్పణంలో ప్రచురణార్థం కవితలు, జోక్స్, వింతలు, విశేషాలు, చిన్న చిన్న కథలు, వ్యాసాలు, విశ్లేషణలు, సమీక్షలు రాసి పంపండి. ప్రచురణకు అర్హమైన వాటిని అవసరం వస్తే తగిన మార్పులు చేసి ప్రచురిస్తాం.
- సభ్యులు ఏదైనా సామాజిక, సాంస్కృతిక, సాహితీ, క్రీడా, విద్యలాంటి రంగాల్లో ఏవైనా అవార్డులు, రివార్డులు పొందినట్లయితే మాకు తెలియరాయండి. వీలైతే అందుకు సంబంధించిన ఫోటో కూడా పంపండి. ప్రచురిస్తాం.
- రచనలు తమ స్వంతమనీ హామీ పత్రం జతచేయండి.
- ప్రచురణ విషయంలో సంపాదక వర్గానిదే తుది నిర్ణయం. వాదోపవాదాలకు తావులేదు.
- సభ్యులకు చెందిన పెళ్ళిరోజులు, పుట్టిన రోజుల గురించి ముందస్తుగా మాకు తెలియచేస్తే ఉచితంగా ప్రచురిస్తాం.
- సభ్యుల కుటుంబాలకు చెందిన సంతాప వార్తలు కూడా ప్రచురిస్తాం.
- న్యాయసంబంధిత వాదోపవాదాలన్నీ ముంబై న్యాయాలయాల వరకే పరిమితం.

**ఈ దర్పణం పత్రిక ఆంధ్రమహాసభ సభ్యుల మనోదర్పణానికి దర్పణం కావాలన్నదే మా ఆకాంక్ష, ఆశయం.**

# జవహర్‌లాల్ నెహ్రూగారి చమత్కారాలు

పండిట్ నెహ్రూకి గులాబీ పూలంటే ప్రాణం. ఆయన తోటమాలి గులాబీ పూల మీద ప్రత్యేక శ్రద్ధ చూపి గులాబీ తోటని భద్రంగా కాపాడేవాడు. రోజూ నెహ్రూ తోటలో ఆ రోజు పూసిన పూలల్లో మంచి పువ్వును కోసి స్వయంగా తన కోటుకు పెట్టుకునేవాడు.

ఓ రోజు తోటలో పూసిన పువ్వులన్నీ అద్భుతంగా ఉన్నాయి.

నెహ్రూ వాటిలో ఏ పువ్వును కోసి పెట్టుకుంటారో చూడాలన్న ఉద్దేశ్యంతో తోటమాలి ఓ చెట్టు చాటున నిలబడి చూడసాగాడు. ఆయన ఎప్పట్లా తోటలోకి వచ్చి గులాబీలన్నింటిని పరీక్షించి ఒకదాన్ని ఎన్నుకొని కోసి కోటుకు పెట్టుకున్నారు.

తోటమాలికి ఆ పువ్వులోని ప్రత్యేకత ఏమిటో తెలుసుకోవాలనీ ..

'బాబూ..! ఇవాళ అన్ని గులాబీలు ఒకేలాగున్నాయి కదా..! ఏదో ఒకటి కోసి పెట్టుకోక ఈ ఒక్కదాన్ని ఎందుకు ఎన్నుకున్నారు..?' అని అడిగాడు.

దానికి నెహ్రూగారు చిర్నవ్వుతో..

'ఈ గులాబీ ముళ్ళు మిగతావాటికంటే ఎక్కువ వాడిగా ఉన్నాయి.. అందుకని ఈ రోజు ఈ గులాబీని ఎన్నుకున్నాను..' అని సమాధానం చెప్పారు.

+++

ఒకసారి నెహ్రూగారు ఒక సభకు వెళ్ళారు. ఆ సభ జనంతో బాగా క్రిక్కిరిసి ఉంది..ఆ సభ మధ్యలో ఓ బాలుడు జనాన్ని తప్పించుకుంటూ గబగబా వేదిక దగ్గరగా చేరాడు.

వెంటనే ఆటోగ్రాఫ్ బుక్ తీసి నెహ్రూగారి ముందుంచి..

'ఇందులో సైన్ చేయండి..' అన్నాడు. నెహ్రూగారు సంతకం చేశారు.

ఆ అబ్బాయి పైకీ కిందికి చూసి..

'అయ్యయ్యో..! తారీఖు వేయలేదేమండీ...! అంటూ మళ్ళీ నెహ్రూగారి చేతికిచ్చాడు. నెహ్రూ తారీఖు వేసి ఆ అబ్బాయికి ఇచ్చేసాడు. ఆ అబ్బాయి ఆ పుస్తకాన్ని తేరిపార చూసి నెహ్రూగారు ఏదో తప్పు చేసినట్లు ఆయన ముఖం వైపు చూసి ..

'భలేవారండీ మీరు..! సంతకమేమో ఇంగ్లీష్‌లో చేశారు.. తారీఖు ఉర్దూలో వేశారేమండీ..?' అని అడిగాడు.

నెహ్రూగారు నవ్వి ..

'ఎందుకో తెలుసా బాబూ..! సైన్ అనేది ఇంగ్లీష్ మాట కాబట్టి సంతకం ఇంగ్లీష్‌లో చేశాను. తారీఖు అనేది ఉర్దూ పదం కాబట్టి అది ఉర్దూలో వేశాను మరి..!' అన్నాడు.

నెహ్రూగారి చమత్కారానికి ఆ అబ్బాయి ఆశ్చర్యపోయాడు..!!




## దర్పణంలో ప్రకటన రేట్లు

**కవర్ పేజీలు- రంగుల్లో**

**బ్యాక్ పేజీ : రూ॥లు 5000/-**
**రెండవ, మూడవ పేజీలు : రూ॥లు 4000/-**

**లోపలి పేజీల్లో..**

**ఫుల్ పేజీ (బ్లాక్ అండ్ వైట్) : రూ॥లు 2500/-**
**హాఫ్ పేజీ (బ్లాక్ అండ్ వైట్) : రూ॥లు 1500/-**

**సూచన**

- జీవిత సభ్యులకు 10% డిస్కౌంట్
- ఒకేసారి అరునెలలు అంతకంటే ఎక్కువ నెలలు ఇచ్చినట్లయితే అధనంగా మరో 10% డిస్కౌంట్ ఇవ్వబడును.


**మొత్తం పేమెంట్ ఒకేసారి చెల్లించాల్సి ఉంటుంది**

పుస్తక పరిచయం

# జీవితానికి ప్రతీకలు ఈ కథలు

- సంగెవేని రవీంద్ర, 99871 45310






కథలు సమాజం నుండే పుట్టుకువస్తాయి. ఇంకో రకంగా చెప్పాలంటే కథలు సమాజానికి దర్పణం లాంటివి.. సమాజం కథలకు పుట్టినిల్లులాంటిది. ఒక కథ చదివితే మనిషి కదిలిపోవాలి. ఒక చదివితే మనసులో ప్రకంపనలు చెలరేగాలి. ఒక కథ చదివిన తర్వాత ఏ పాఠకుడు కూడా కాసేపు సహజంగా ఉండకూడదు.. ఏదో ఒక రకమైన భావోద్వేగానికి గురికావాలి. అలాంటి కథలే నిజమైన కథలుగా చిరకాలం నిలిచిపోతాయి.

వర్లీ ప్రాంతంలో సేవాభావం ఉన్న డాక్టర్‌గా ఎన్నో సంవత్సరాల నుండి పేరు ప్రతిష్టలు పొందిన **డాక్టర్ తాటి నరహరిగారు** రాసిన **'34 గోఖలే రోడ్ నార్త్'** అనే ఈ కథా సంపుటిలోని దాదాపు అన్ని కథలు ఏదో ఒక జీవితాన్ని ఎత్తి చూపేవే..! పాఠకుడు, ప్రధానంగా ముంబై పాఠకుడు ఆ కథను సొంత కథగా భావించే అవకాశం ఉంది.

ఇందులో ఉన్న 10 కథలు ముంబైకి వలస వచ్చిన తెలుగోడి జీవితాల నుంచి తీసుకున్నవే..!

మొదటి కథ **'మా శీనుగాడి ప్రేమ కథ'**లో ఒక నిరు ద్యోగి సమస్యని అలవోకగా చర్చించి, దానికి ఒక ప్రేమ కథను జోడించి, జీవితంలో ప్రయోజకుడు కావాలంటే **'డిగ్నిటీ ఆఫ్ లేబర్'** ను గౌరవించాలనీ, అప్పుడే జీవితం అదుపులోకి వస్తుం దనిచెప్పే కథ.. నేటి యువతకు స్ఫూర్తిదాయకం అని చెప్పాలి.

రెండవ కథ **'విధి'** ఒక విషాదాంతకథ.. అయితే ఈ కథలో ముంబైతో పాటు గోవా కూడా మన కళ్ళముందు మెదు లుతుంది. అక్కడి దృశ్యాలు సినిమా రీళ్ళలాగా మన చూపుల్నుండి కదులుతాయి. ఈ కథ చదివేప్పుడు పాఠకుడు ఒక పర్యాటకుడిగా మారిపోతాడు. అయితే, హీరో చనిపోయాక హీరోయిన్ జీవితాంతం ఒంటరిగా ఉండాలనే నిర్ణయం వెనక ఉన్న తర్కం కాస్త ఖంగు తినిపిస్తుంది. నేటి తరానికి చెందిన యువతి అలాంటి నిర్ణయానికి రావడం వెనక ఆమె మూర్ఖత్వమో, లేదా అత్యంత ఉత్కృష్టమైన ప్రేమో ఉండి ఉండాలని రచయిత తన మాటగా మనకు చెప్పి తను తప్పించుకుంటాడు.

మూడవ కథ **'అగ్లా స్టేషన్ ప్రభాదేవి'** లో వాస్తవ పరిస్థితుల్ని కళ్ళకు కట్టినట్టు చూపారు రచయిత. ఆ మధ్య ముంబైలో చాలా మంది బిసిలు (చిట్‌ఫండ్) నిర్వహించే వ్యక్తులు దీవాళా తీసి వందలాది కుటుంబాలకు తీరని నష్టం కలిగించారు. అ విషయం పై అల్లిన ఈ కథ ఒక వ్యక్తి జీవనపోరాటంలో ఎలా ఉన్నత శిఖరాలకు చేరుకుని, అత్యాశకు పోయి ఎలా పతనం అవుతాడో అత్యంత ప్రభావవంతంగా చెప్పారు.

నాలుగవ కథ **'రామిత'** మానవ సంబంధాల చుట్టూ అల్లిన ఒక చక్కని కథ. విశ్వాసనీయత అనేది ఎప్పుడో ఒకప్పుడు సత్ఫలితాలిస్తుందనీ, నమ్మకంగా పని చేసిన **రామితకు** యజమానురాలి నుండి లభించిన కానుకే అందుకు ప్రతీక అని చెప్పొచ్చు.

అయిదవ కథ **'34 గోఖలేరోడ్ నార్త్'.** ఇదొక విభిన్నమైన కథగా చెప్పుకోవచ్చు. మానవ సంబంధాల వెనక అదృశ్య శక్తిగా ఉండే **'మనీ సంబంధాలను'** ఎత్తి చూపే కథ ఇది. ప్రేమించిన అబ్బాయి పేదవాడని తెలియగానే ఆ అమ్మాయి ఎలాంటి నిర్ణయం తీసుకుందో చదివినప్పుడు మనసంతా చేదుగా మారిపోయే కథ. మన పక్కన ఉన్న అబ్బాయికే ఇలా జరిగిందనే భ్రమను కలిగిస్తుంది ఈ కథ. డాక్టర్ గారి కథనం, కథ అబ్బురపరిచే విధంగా ఉంటుంది.

ఆరవ కథ **'అరవింద్'..** ఇది ఒక అనాథ యువకుడి కథ. సరైన అండదండలు అందిస్తే ఒక అనాథ కూడా జీవితంలో ఎంత ఎత్తుకు ఎదుగుతాడో చూపించిన కథ. అయితే, ఒకసారి శిఖరాగ్రానికి చేరుకున్న తర్వాత

అనాలోచిత చర్యల వల్ల ఏ రకంగా పతనం అవుతాడో చెప్పిన కథ.. పట్టుదల ఉంటే అన్నీ పోగొట్టుకున్న తర్వాత కూడా మళ్ళీ ఎలా పైకి ఎదగాలో చెప్పిన కథ.. ఈ కథ నిజానికి ఒక మోటివేషనల్ స్పీచ్ లాంటిది. ఓటమితో మనిషి కుదేలు కావడం అనవసరం అని తెలిపే కథ ఇది..

ఏడవ కథ **'దీవానాపన్'..** ప్రేమించి పెళ్ళి చేసుకున్న ఒక యువతి తన భర్తను చీట్ చేసిన ఉదంతం ఒక వైపు.. బంగారం లాంటి భార్యను అనుమానిస్తూ జీవితాన్ని నరక ప్రాయం చేసుకున్న మరో యువకుడి మనోవేదన మరోవైపు. ఈ రెండు కథల్ని ఒకే కథగా అనుసంధానించి, తప్పు తెలుసుకొని పశ్చాత్తాపపడే మనస్తత్వానికి జేజేలు పట్టిన కథ ఇది.

**మాంగళ్యం తంతునానేనా..** ఎనిమిదవ కథ.. భార్యల కోసం తపించే ఒక పేద భర్త.. ఒక ధనవంతుడైన భర్తల కథ ఇది. ఇందులో కూడా అంతర్లీనంగా మానవ సంబంధాలు, మారుతున్న విలువల్ని ఎంతో సున్నితంగా ఎత్తి చూపారు రచయిత. తన భార్య మరణం తథ్యమని తేలినప్పుడు ఒక పేద భర్త, ఒక ధనికుడు ఎలా వ్యవహరిస్తారు అనే అంశాన్ని రచయిత గుండెను తాకేలా చిత్రీకరించారు.

**'కొత్త చూపు'** ఒక ఆదర్శవంతమైన కథ.. వితంతువైన తన కోడలికి ఒక అత్త చెప్పిన తీర్పు కథ ఇది.. వర్తమాన పరిస్థితుల్లో ఈ కథ ఎంతో అర్థవంతంగా ఉంది. కొత్త తరం కోడలి ప్రవర్తనకు, పాత తరం అత్తగారి పెత్తనానికి సరైన నిర్వచనం ఇచ్చే కథ. కథ ముగింపు ఆదర్శవంతంగా ఉంది.

పదవ కథ **'ఆట కదరా శివా..'** ఒక ఉదాత్తమైన కథ.. భారతీయ తాత్వికతను అద్దంలో చూపించే కథ. మనిషి జీవితంలోని పలు దశల్ని, పరిణామాల్ని చూపించి చివరికి ఎలా మలుపు తిరుగుతుందో చెప్పే కథ ఇది. ఈ కథలో **తనికెళ్ళ భరణిగారు** రాసిన తత్వాలను కథా గమనానికి ఆధారంగా వాడుకున్నారు. **భరణిగారి** తత్వాలకు ఒక అద్భుతమైన రూపాన్నిచ్చి, చిరకాలం గుర్తుండి పోయే కథ రాసిన **డాక్టర్ తాటి నరహరిగారిని** అభినందించాల్సిందే..

ఈ సంపుటిలో **తొమ్మిది కవితలు** కూడా ఉన్నాయి. ఈ కవితలు చదివిన తర్వాత **డాక్టర్‌గారు** కథల్నే కాదు.. కవితల్ని కూడా సమర్థవంతంగా రాయగలరని అనిపించింది. ముంబై నుండి **డాక్టర్ తాటి నరహరిగారి** కలం ద్వారా ఇలాంటి అనిర్వచనీయమైన కథలు రావడం ముదావహం. **డాక్టర్‌గారు** మరెన్నో ఉత్తమ కథలు, కవితలు రాయాలని కోరుకుందాం.. ❀❀❀

కవితా దర్పణం

# ఆట వెలది పద్యాలు




మంగిపూడి రాధిక
90294 09696



తత్త్వసారమెరిగి ధరణి నడచు వాని
బతుకు బాట యెపుడు గతుకు పడదు
కర్మజేయ దాని మర్మమెరుగవలెన్
భారతీయ తత్త్వ పథము ఘనము..

మతములెన్నియున్న మనసులొక్కటనుచు
జాతులెన్ని యున్న సమత పంచి
'సప్తసింధు' బడసె జయవారసత్వమ్ము
భారతీయ తత్త్వ పథము ఘనము..


హిందు ధర్మ శాస్త్రమందునాంతర్యముల్
వేల కొలది గలవు వివరమెంచ
ధ్యానసాగరమున జ్ఞాననిధి కలదు
భారతీయ తత్త్వ పథము ఘనము..


భవ్య శాస్త్రములను దివ్యనేత్రము తోడ
ఋషులు మునులు గనిరి ఋతములవియె
పారలౌకికములు, సారదర్శనములు
భారతీయ తత్త్వ పథము ఘనము..

❀❀❀



# ఆధునిక ముంబై శిల్పాకారుడు
# పల్లోంజీ






తాజ్‌మహల్ ప్యాలెస్ హొటల్



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాత భవనం



హెచ్ఎస్‌బిసి భవనం



బ్రెబోర్న్ స్టేడియం భవనం

ముంబై మహానగరానికి అద్భుతమైన కట్టడాల్ని అందించిన **పల్లోంజీ షాపూర్‌జీ మేస్త్రీ** 28జూన్, 2022 నాడు అస్తమించారు. **షాపూర్ పల్లోంజీ** పారిశ్రామిక కుటుంబ భీష్ముడు తన 93వ ఏట తుది శ్వాస విడిచి, ఎన్నటికీ పూరించలేని ఒక ఖాళీని వదిలి వెళ్ళిపోయారు.

ముంబై మహానగరానికి ఎన్నో ఐకానిక్ భవనాల్ని అందించిన ఈ **'మహానగర శిల్పకారుడు'** పరిపూర్ణమైన జీవితాన్ని అనుభవించి అనంతలోకాలకు పయనించారు.

ప్రపంచ ప్రఖ్యాతి పొందిన **షాపూర్‌జీ పల్లోంజీ గ్రూప్‌ను పల్లోంజీ** తండ్రిగారు 157 సంవత్సరాల క్రితం స్థాపించినప్పటికీ, తండ్రిగారి తరువాత **పల్లోంజీ** ఆ గ్రూప్‌ను శిఖరాగ్రానికి చేర్చారు. తన అద్భుతమైన ప్రజ్ఞాపాటవాలతో **షాపూర్‌జీ పల్లోంజీ గ్రూప్‌ను** అద్వితీయమైన రియల్ ఎస్టేట్, భవన నిర్మాణ రంగంలో అత్యున్నత స్థాయికి తీసుకుని వెళ్ళారు **పల్లోంజీ.** ఖండాంతరాల్లో వ్యాపింపచేశారు.

ముంబైలోనే కాకుండా ఆయన నిర్మించిన అత్యుత్తమ భవనాల్లో **ఒమన్ సుల్తాన్‌**కు చెందిన నీలి, పసిడి రంగుల్లో తళతళలాడే అల్ ఆలమ్ ప్యాలెస్ కూడా ఒకటి. **పల్లోంజీ మేస్త్రీని 'ఫాంటమ్ ఆఫ్ బాంబే హౌజ్'** గా కూడా పిలుచుకుంటారు. ఇండియాలో అతి పెద్ద కంపెనీ అయిన **టాటా సన్స్‌తో పల్లోంజీకి** సన్నిహిత సంబంధాలున్నాయి. **పల్లోంజీ** కూతురు ఆలూ **రతన్ టాటా** సవితి సోదరుడిని వివాహమాడింది. దాంతో **టాటా గ్రూపు**తో పల్లోంజీకి వ్యాపార సంబంధాలే కాకుండా కుటుంబ సంబంధాలు కూడా ఏర్పడ్డాయి.

వ్యాపార సర్కిల్‌లో **'లో ప్రొఫైల్'** మెయింటేన్ చేసే **పల్లోంజీ** 2003లో భారత పౌరసత్వాన్ని వదులుకొని **ఐరిష్ పౌరసత్వాన్ని** స్వీకరించారు. ఆయనకున్న గుర్రాల హాబీ వల్లే ఆయన **ఐర్లాండ్ పౌరసత్వం** తీసుకోవడానికి ప్రధాన కారణం అని చెప్పుకుంటారు.

అపార సంపద, కీర్తిప్రతిష్టలు, గౌరవ మర్యాదలున్నప్పటికీ **పల్లోంజీ** సీదా సాదా

జీవితాన్ని గడిపేవారు. **జొరాష్ట్రియన్** మత విశ్వాసం కలిగి ఉండే వారు. **ఉద్వాడలోని ఫైర్ టెంపుల్‌లో పల్లోంజీ** అతి సామాన్యంగా, సాంప్రదాయ దుస్తులైన తెల్ల అంగీ, తెల్ల ట్రౌజర్ వేసుకుని ఒక మూలగా నిలబడి ప్రార్థనలు చేసేవారు. ఉద్వాడలోని 130 సంవత్సరాల ఈ ఫైర్ టెంపుల్‌ని పునర్నిర్మించడానికి **పల్లోంజీ** కుటుంబం ముందుకు వచ్చింది కూడా..

**పల్లోంజీకి** ఒక భార్య, ఇద్దరు కొడుకులు **షాపూర్, సైరస్, ఇద్దరు కూతుళ్ళు లైలా, ఆలూ** ఉన్నారు. 2016 జనవరిలో భారత పారిశ్రామిక రంగానికి, వ్యాపార వాణిజ్యాలకు ఆయన చేసిన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం **పద్మభూషణ్** అవార్డును అందచేసింది.

**పల్లోంజీ నిర్మించిన భవనాలు:**

ముంబైలోని చారిత్రక భవన నిర్మాణంలో **పల్లోంజీ** ప్రముఖ పాత్ర పోషించారు. **టాటా కంపెనీ** వారు నిర్మించిన, 1903లో ప్రారంభోత్సవం చేసుకున్న **తాజ్ మహల్ ప్యాలెస్ హెూటల్‌ను పల్లోంజీకి** చెందిన **షాపూర్‌జీ పల్లోంజీ కంపెనీయే** నిర్మిఁచింది. ముంబైలో రెండవ అతిపెద్ద రైల్వే స్టేషన్ **బొంబై సెంట్రల్ భవనాన్ని** కూడా **పల్లోంజీయే** నిర్మించారు. 21 నెలల రికార్డు టైంలో నిర్మించిన **ముంబై సెంట్రల్ స్టేషన్** నిర్మాణానికి కేవలం **15.6 మిలియన్ డాలర్లు** మాత్రమే వ్యయం కావడం గమనార్హం.

1939లో **షాపూర్‌జీ పల్లోంజీ కంపెనీ పాత రిజర్వ్ బ్యాంక్ భవన** నిర్మాణపనుల్ని ముగించారు. ఇది భారతానికి చెందిన అతి పెద్ద బ్యాంక్ భవనంగా ఆ రోజుల్లో పేరు పొందింది. ఈ రిజర్వ్ బ్యాంక్ భవన నిర్మాణం వల్ల అత్యంత విశ్వాసనీయమైన భవన నిర్మాతలుగా **షాపూర్‌జీ పల్లోంజీ** పేరు గాంచారు.

హుతాత్మ చౌక్ సమీపంలోని **మర్కంటేల్ బ్యాంక్ (ప్రస్తుతం హెచ్ఎస్‌బీసీగా పిలవబడుతోంది)** భవనాన్ని కూడా **పల్లోంజీ** గారే నిర్మించారు. 1950లో పనులు పూర్తి చేసుకున్న ఈ భవనం నేటికీ పర్యాటకుల్ని ఆకర్షిస్తోంది.

**వాన్‌ఖేడే స్టేడియం** కంటే ముందు అతిపెద్దదైన క్రికెట్ గ్రౌండ్‌గా పేరుపొందిన **బ్రెబోర్న్ స్టేడియాన్ని** నిర్మించింది కూడా **పల్లోంజీయే..!** బ్రిటిష్–బాంబే కాలానికి చెందిన ఈ స్టేడియానికి 1936, మే 22 న **లార్డ్ బ్రెబోర్న్ శిలాన్యాసం** చేశారు. ఇందులో **50వేల మంది ప్రేక్షకులు** కూర్చోవచ్చు.

భారతీయ పారిశ్రామికవేత్తలో ఒక విశిష్టమైన వ్యక్తిగా పేరుగాంచిన **పల్లోంజీ** భౌతికంగా మనకు దూరమైనప్పటికీ ఆయన కీర్తి అచంద్రార్కం నిలిచి ఉంటుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

❀❀❀

కవితా దర్పణం



# కాలం చేసిన గాయం


గుబ్బల శ్రీనివాస్
89066 97777


విధి చేసిన గాయం నుండి
దేహం లోకాన్ని చూస్తుంది..

నిండా కప్పుకోవటానికి
ఎండిన పేగులు నింపుకోవటానికి
అతని జేబు అడుగున కూడా
కొన్ని నాణేల చప్పుడు లేదు..

జాలి కళ్ళు, దయార్థ్ర హృదయాలు
అక్కడ కాసేపు ఆగుతాయి అంతే..!
తన శరీరానికి సిగ్గు అలవాటైపోయింది..

అడిగితే అన్నాడు..
తండ్రి జీవితం ఇచ్చిపోయాడు
ప్రపంచం..
కష్టమంతా మోపి భుజాల్ని విరుస్తుంది..

ఏసీ కార్లలో ఆధునికం
అరబట్టలతో చలికి వొణుకుతూ
దుస్తులు కోసుకొని యిదే నవలోకం అంటుంది..

హే భగవాన్..!
కురచ నిక్కర్ల ప్రదర్శిత దేహాలకు కాదు
ఎముకలకు అంటుకున్న చర్మాలకు
నాలుగు మెతుకులు కోరే కన్నీళ్ళ కళ్ళకు
ఒంటి నిండా బట్టలివ్వు..!!

(పేదరికంతో చిరిగిన బట్టలతోనే పనికి వెళ్తున్న వో యువకుడిని చూసిన తర్వాత..)

❀❀❀







# ముంబై భవన నిర్మాణ రంగంలో పలు మార్పులు తెచ్చిన..

# పెంట నారాయణ

అఖండ భారతంలోని కరాచీ నగరంలో జన్మించిన ఒక వ్యక్తి ముంబయి నగరానికి వచ్చి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భవన నిర్మాణ రంగాన్ని ఒక మలుపు తిప్పుతాడనీ, భవన నిర్మాణ రంగంలో సరికొత్త ప్రయోగాలతో ప్రయోజనాలు కలిగిస్తాడనీ 1896లో ఎవరూ ఊహించి ఉండరు.

**పెంట నారాయణ** 17 ఫిబ్రవరి, 1896 నాడు కరాచీ నగరంలో జన్మించారు. అంతో ఇంతో కలిగి ఉన్న కుటుంబమే..! ఉరలీ నుంచి 1917లో సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసుకున్నారు. బాల్యం నుండే భవన నిర్మాణ రంగం పట్ల ఉన్న ఆసక్తితో 1918లో ముంబయిలో భవన నిర్మాణాల్ని మొదలు పెట్టారు. తొలుత ఆనాటి సుప్రసిద్ధ భవన నిర్మాతలైన **జయా లింగయ్యతో** కలిసి పనిచేశారు. అప్పుడప్పుడే ముంబయిలో అభివృద్ధి చెందుతున్న **బలార్డ్ పియర్** ప్రాంతంలో అనేక భవనాలను ఉత్కృష్టంగా నిర్మించారు. నేటికి **బలార్డ్ పియర్‌లో** ఉన్న ఆ పురాతన భవనాలు చెక్కుచెదరకుండా ఉండడమే కాకుండా పలు అంతర్జాతీయ కంపెనీల కార్యాలయాలుగా, బ్యాంక్‌లుగా విలసిల్లుతున్నాయి. విశాలమైన రోడ్లు, భవనాల మధ్య కావాల్సినంత ఖాళీ స్థలాన్ని వదిలి ఆనాడు వారు నిర్మించిన భవనాలు ముంబయి నగరానికే వన్నెతెచ్చే విధంగా ఇప్పటికీ అలరారుతున్నాయి.

మిగతా భవన నిర్మాతలకు, **పెంట నారాయణకు** మధ్య ఒక స్పష్టమైన వ్యత్యాసం ఉంది. మిగతా భవన నిర్మాతలు సాంప్రదాయ పద్ధతుల్లో నిర్మాణం కావిస్తే, **నారాయణ** మాత్రం ఆధునిక ప్రయోగాలకు కొత్త పీట వేసి సత్ఫలితాలు సాధించారు. అంతవరకు భవన నిర్మాణంలో ఇటుకలు ఉపయోగించేవారు. నారాయణ ఇటుకలకు బదులుగా సిమెంట్ బ్లాక్స్‌ను తయారు చేయించి ఉపయోగించారు. నారాయణ ఆధునిక ప్రయోగాల ఆలోచనకు **జాయా లింగయ్య** కూడా వంత పలికేవాడు. ఇద్దరి ఆలోచనలు కలవడం వల్ల సరికొత్త ప్రయోగాలెన్నో చేయగలిగారు. తమ ప్రాజెక్ట్‌ల నుండి ఎక్కువ లాభం ఆశించడం కంటే నాణ్యతతో, సరికొత్త ఆధునిక సాంకేతికతతో భవనాలు నిర్మించాలనే ఆదర్శాన్ని పాటించేవారిద్దరు..

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో గోడల్లో అలమారాలు, కిటికీలు పరదాలతో, ఇనుప జాలీలతో నిర్మించే పద్ధతిని **నారాయణ** ఆనాడే ప్రయోగాత్మకంగా చేపట్టి విజయం సాధించారు.

సిమెంట్, ఇసుకను ఉపయోగించే నిర్మించే పద్ధతికి అధనంగా స్టీల్‌ను ఉపయోగించి నిర్మాణరంగాన్ని ఒక మలుపు తిప్పారు. ఇనుప జాలీలతో పునాది నిర్మాణాలు బలపరిచే రిఇన్‌ఫోర్స్‌డ్ కాంక్రీట్ పద్ధతిని వారిద్దరూ తొలిసారి ఉపయోగించి సఫలీకృతులయ్యారు.

వీరు చేస్తున్న పలు ప్రయోగాలు, రీఇన్‌ఫోర్స్‌డ్ కాంక్రీట్ పద్ధతి అప్పటి భవన నిర్మాతలకు రుచించలేదు. నాణ్యత పై సందేహాలు కూడా వ్యక్త పరిచారు. కానీ, ఆనాడు వారు ఉపయోగించిన పద్ధతే నేడు 21వ శతాబ్దంలో భారత భవన నిర్మాణరంగమంతా పాటిస్తున్నారంటే వారికి ఉన్న ముందు చూపుకు జోహార్ అనకతప్పదు.

తరువాత జాయా లింగయ్య, నారాయణ ఇద్దరూ కలిసి 'బాంబే కాంక్రీట్ కన్‌స్ట్రక్షన్ అండ్ ఇంజనీరింగ్ కంపెనీ' అనే సంస్థను స్థాపించారు. వీరిద్దరి ప్రతిభను గుర్తించిన అప్పటి కాంట్రాక్టర్లెందరో వీరి కంపెనీలో పెట్టుబడి పెట్టి భారీ లాభాలు ఆర్జించారు. నాణ్యతకు పెట్టింది పేరుగా వీరి కంపెనీ ప్రసిద్ధి చెందింది. అప్పట్లో వీరి కంపెనీ మెకంజీస్, గమన్ లాంటి విదేశీ కంపెనీలతో పోటీ పడే స్థాయికి ఎదిగింది.

అదే సమయంలో వీరికి వర్లీ ప్రాంతంలో బాంబే దెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ (బి.డి.డి) భవనాల భారీ నిర్మాణ టెండర్ లభించింది. ఈ భవన సముదాయాన్ని కొత్త టెక్నాలజీ ఉపయోగించి మూడు అంతస్తుల భవనాలుగా నిర్మించారు. ఇప్పుడు వర్లీలోని ఈ భవనాలు తెలుగు కేంద్రంగా పిలువబడుతున్నాయి. తెలుగువారు ఎక్కువ సంఖ్యలో నివసించేది ఈ బి.డి.డి భవనాల్లోనే..! ఇప్పటికి ఏ మాత్రం చెక్కుచెదరకుండా నిలబడి ఉన్న ఈ భవన సముదాయాల్లాంటివే ముంబయిలో మరో మూడు చోట్ల నిర్మించారు. భవనాల డిజైన్, నాణ్యత మీద అప్పటి ప్రత్యర్థులు కొందరు ఎన్నో సందేహాలు లేవనెత్తి వ్యతిరేకతను పెంచేందుకు ప్రయత్నించారు. పరోక్షంగా ఇబ్బందులకు గురిచేశారు. దాంతో అలాంటి భవన సముదాయాల నిర్మాణం ఆగిపోయింది. అలాంటి భవనాలే ముంబయిలో ఇంకా కొన్ని ప్రాంతాల్లో నిర్మాణం జరిగుంటే ముంబయిలో మురికివాడలు ఉండేవి కావని పరిశీలకులు భావిస్తున్నారు.

నారాయణ ఈ చికాకులతో విసిగిపోయారు. 1929 ప్రాంతంలో అహ్మద్‌నగర్, సంగమనేర్ నగరాలలో విద్యుచ్ఛక్తి సరఫరాను అందించే ప్రాజెక్టులను ముంబయి ప్రభుత్వం నారాయణకు అప్పగించింది. అహ్మద్‌నగర్ చేరుకున్న నారాయణ అక్కడ 'అహ్మద్‌నగర్ ఎలక్ట్రిక్ సప్లయ్' 'సంగమనేర్ ఎలక్ట్రిక్ సప్లయ్ కంపెనీ' అనే పేర్లతో కంపెనీలు స్థాపించారు. అంతేగాక, ముంబయిని శాశ్వతంగా వీడి అహ్మద్‌నగర్‌లోనే స్థిరపడ్డారు. ఈ రెండు కంపెనీల వల్లే నేడు ఈ రెండు నగరాలు విద్యుద్దీకరణకు నోచుకున్నాయి.

1952 నుండి 1980 వరకు అహ్మద్‌నగర్‌లో పలు ప్రభుత్వ కార్యాలయ భవనాలు, మిలిటరీ, ఇంజనీరింగ్ సర్వీసెస్ ప్రాజెక్టులెన్నో ఆయన పూర్తి చేశారు. 30 నవంబర్, 1980 నాడు అహ్మద్‌నగర్‌లోనే ఆయన అంతిమ శ్వాస వదిలారు. ⚛⚛⚛

కవితా దర్పణం

# రైతన్నా...!



రాచెర్ల మధుసూధన్
98673 19921



నేలమ్మ తోనే అనుబంధం నాకు
నేను రైతు బిడ్డనయ్యా..!
రేపటి ఆకలి తీర్చే రైతునయ్యా..!

పొలం దున్ని పంటలు పండించే
బతుకు నాదయ్యా..
మీ ఆకలి కోసం పలవరించే
మెతుకును నేనయ్యా..!

చేతులకెన్ని పొక్కులొచ్చినా
నేను పొలం దున్నుతా..
మొక్కమొక్కకు నీరు పోస్తూ
వాటికి ఊపిరినవుతా..

దినదినగండంగా గడుపుతూ
పంటకు నేను కాపు కాస్తా..
చెడగొట్టు వానలు పడొద్దని
అందరు దేవుళ్ళకు మొక్కుతా..

వచ్చిపోయ్యే కరెంటుతో
నేను కష్టాలెన్నో పడ్డా..
మొలిచిన మొక్కను చూసి
కష్టాలన్నీ మరిచా..

అయ్యదారిలో నడిచి
నేను రైతును అయ్యాను..
అన్నం పెట్టే అమ్మ చేతిలో
బుక్కెడు బువ్వను అయ్యాను..!! ⚛⚛⚛

# శుభాకాంక్షలు

ఆంధ్ర మహాసభకు నూతనంగా ఎన్నికైన ధర్మకర్తలు, పదాధికారులు, కార్యవర్గ సభ్యులందరికీ హార్ధిక అభినందనలు, శుభాకాంక్షలు. మీ హయాంలో ఆంధ్ర మహాసభ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలనీ మనసారా కోరుకుంటున్నాను.

అంతేగాక,
ధర్మకర్తల మండలి కార్యదర్శిగా నా హయాంలో నాకు మీరంతా అందించిన సహాయ సహకారాలకు మనస్ఫూర్తిగా ధన్యవాదములు తెలుపుకుంటున్నాను.





**వాసాల శ్రీహరి (వంశీ)**
మాజీ కార్యదర్శి
**ఆంధ్ర మహాసభ ధర్మకర్తల మండలి**

---

# ధన్యవాదాభివందనములు





ఆంధ్ర మహాసభ ఎన్నికల్లో నన్ను 'ప్రధాన కార్యదర్శిగా' భారీ మెజారిటీతో గెలిపించిన, ఆంధ్ర మహాసభ జీవిత సభ్యులకు, ఆత్మీయులకు, శ్రేయోభిలాషులకు, స్నేహితులందరికీ హృదయపూర్వకంగా ధన్యవాదాభి వందనాలు తెలుపుకుంటున్నాను..

**వేముల మనోహర్**
ప్రధాన కార్యదర్శి
**ది బొంబాయి అంధ్ర మహాసభ అండ్ జింఖానా**